APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 25-03-2025 | సంపుటి : 15 | సంచిక : 240 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి




ఆర్ఎస్ఎస్ నీడలో దేశీయ విద్య 2లో



పార్లమెంట్ క్యాంటీన్‌లో అరకు కాఫీ స్టాల్ 2లో



## ఎంపిలకు భారీగా పెరిగిన వేతనాలు

- కనీసం నెలకు లక్ష పెంచిన కేంద్రం
- ఎంపిల పెన్షన్ కూడా భారీగా పెంపు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
పార్లమెంటు సభ్యుల వేతనాలను భారీగా పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే రోజువారీ భత్యాలను, ఎంపిల పెన్షన్లు కూడా భారీగానే పెంచారు. ఈ మేరకు నోటిపికేసన్ విడుదలయ్యింది. ఇప్పటికే ఎంపిల జీతభత్యాలపై విమర్శలు వస్తున్నా మరోమారు జీతాలను పెంచడం విశేషం. ద్రవ్యోల్బణ సూచీ ఆధారంగా

మిగతా 2వ పేజీలో...




## తెలంగాణలో మరో ఎన్నిక

- షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల సంఘం
- ఈ నెల 28న జారీ కానున్న నోటిఫికేషన్
- ఏప్రిల్ 23న పోలింగ్ 25న కౌంటింగ్

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు భారత ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. ప్రస్తుతం ఎం.ఎస్. ప్రభాకర్ రావు హైదరాబాద్ స్థానిక సంస్థల నుంచి ఎమ్మెల్సీగా ఉన్నారు. ఆయన పదవీ కాలం మే 1తో ముగియనుంది. దీంతో ఈసీ తాజాగా షెడ్యూల్ విడుదల చేసింది. దీని ప్రకారం ఈ నెల 28న ఇందుకు

మిగతా 2వ పేజీలో...



## హైడ్రాపేరుతో దందాలు చేస్తే కఠిన చర్యలు

- హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక

**హైదరాబాద్- నీలగిరివార్త :**
హైడ్రా పేరుతో లావాదేవీలు, సెటిల్‌మెంట్లు చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. ఇలాంటి దందాలను చూస్తూ ఊరుకునేది లేదని సోమవారం ఆయన స్పష్టం చేశారు. వంశీరామ్ బిల్డర్స్‌పై ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేసిన ఫిర్యాదు అందిందని

మిగతా 2వ పేజీలో...

# కరెక్టుగా దిద్దలేదు!



- గ్రూప్ - 1 ఫలితాలపై కోర్టుకెక్కిన అభ్యర్థులు
- మూల్యాంకనంపై అనుమానాలున్నట్లు వెల్లడి
- వాల్యూయేషన్‌లో నాణ్యత లేదని పిటీషన్
- టీజీపీఎస్సీకి హైకోర్టు నోటీసులు జారీ



**హైదరాబాద్- నీలగిరివార్త :**
గ్రూప్-1 అభ్యర్థులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష పేపర్లను రీవాల్యుయేషన్ జరిపించాలంటూ హైకోర్టులో అభ్యర్థులు పిటిషన్ వేశారు. మూల్యాంకనం లోపభూయిష్టంగా జరిగిందని పిటిషనర్లు తెలిపారు. 18 రకాల సబ్జక్టులుంటే 12 సబ్జక్టుల నిపుణులతోనే దిద్దించారన్నారు. 3 భాషల్లో పరీక్ష జరిగినా తగిన నిపుణులతో దిద్దించలేదని వెల్లడించారు. ఒకే మాధ్యమంలో నిపుణులైన వారితో రెండు భాషల పేపర్లు దిద్దించచారని.. దీంతో మూల్యాంకణంలో నాణ్యత కొరవడిందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో 563 పోస్టుల భర్తీకి గాను.. గత ఏడాది అక్టోబరు 21 నుంచి 27 వరకు గ్రూప్-1 పరీక్షలు జరిగాయి. ఈ మెయిన్స్‌కు 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ క్రమంలో తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని పిటిషనర్లు తెలిపారు. పిటిషనర్ల వాదనలు విన్న హైకోర్టు.. టీ-జీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ వేయాలని టీజీపీఎస్సీని హైకోర్టు ఆదేశించింది. గ్రూప్-1 మెయిన్స్‌పై తదుపరి విచారణను హైకోర్టు ధర్మాసనం నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈనెలలోనే గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలతో పాటు- గ్రూప్-2, గ్రూప్-3 ఫలితాలను కూడా టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే. మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్ 1 మెయిన్స్, గ్రూప్-2 రాత పరీక్షల మార్కులు విడుదలయ్యాయి. అలాగే మార్చి 14న గ్రూప్-3 ఫలితాలను కూడా విడుదల చేసింది. అలాగే గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో

మిగతా 2వ పేజీలో...

## ఉగాదికే ముహూర్తం?

- కేబినెట్ విస్తరణపై ఊహాగానాలు
- ఢిల్లీకి వెళ్లిన సీఎం, ముఖ్యనేతలు
- ఆరుగురికి దక్కనున్న అవకాశం
- మంత్రివర్గ కూర్పుపై చర్చోపచర్చలు
- ముఖ్యమంత్రి మార్క్ కనిపించేనా?


**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
కొంతకాలంగా ఊరిస్తున్న కేబినెట్ విస్తరణపై ఆశలు చిగురిస్తున్నాయి. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తదితరులు ఢిల్లీ వెళ్లడంతో మంత్రి పదవుల పంపకాలపై ఊహలు ఊపందుకున్నాయి. ఈ ఉగాదికల్లా కొత్త మంత్రులు కొలువుదీరే అవకాశం ఉందనే ప్రచారం జోరందుకుంది. ఇక రాష్ట్రంలో ఆరు మంత్రి పదవులు ఇంకా ఖాళీ ఉన్నాయి. చాలాకాలంగా ఇదిగో వచ్చే.. అదిగో ఇచ్చే.. అంటూ పార్టీ నాయకత్వం సాగదీస్తూ ఇస్తోంది. దీంతో ఆశావహుల నుంచి అసంతృప్తి సెగలు గుప్పుమంటూనే ఉన్నాయి. సొంత పార్టీ నేతలపైనే దుమ్మెత్తి పోసే పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ ఎదుట సైతం పలువురు సీనియర్ నేతలు మంత్రి పదవులు, నామినేటెడ్ పోస్టుల భర్తీ అంశాన్ని లేవనెత్తడమే కాదు, జరుగుతున్న జాప్యంపై నిరసన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తప్పనిసరి పరిస్థితిలో మంత్రి పదవుల భర్తీపై దృష్టిసారించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే సీఎం



రేవంత్‌తోపాటు డిప్యూటీ సీఎం, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్‌కుమార్ అధిష్టానం పిలుపుతో సోమవారం ఢిల్లీ బయలు దేరి వెళ్లారు. అధినేతలతో చర్చలు కొనసాగించారు. రాష్ట్ర నాయకత్వం రూపొందించిన జాబితాను అధిష్టానానికి అందించారు. అయితే, ఆ జాబితాను యధావిధిగా అధిష్టానం ఓకే చేస్తుందా? లేదంటే పేర్లు మార్చుతుందా? అనేది సర్వత్రా సందిగ్ధమే.

**ముఖ్యమంత్రి అనుంగులకు దక్కేనా?**
ఆరు మంత్రి పదవుల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనుంగులు ఉన్నారా? ఉంటే వారికి అవకాశం దక్కేనా? అనే చర్చ జరుగుతోంది. అయితే, ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డికి, అధిష్టానానికి మధ్య గ్యాప్ ఉందనే వాదనలు ఉండగా, ఆయన అనుంగులకు మంత్రి పదవి దక్కడం కష్టతరమనే అభిప్రాయాలు

మిగతా 2వ పేజీలో...



## రోజురోజుకూ మహిళలకు రక్షణ కరువు


- ఎంఎంటీఎస్ ఘటనపై బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యంతోనే ఘటనలని మండిపాటు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మహిళలకు రోజురోజుకూ రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం ఘటన పట్ల ఆమె తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రైల్వే ఎస్పీ చందన దీప్తితో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. తనను రక్షించుకునేందుకు రైలు నుంచి దూకిన యువతి ఆరోగ్య పరిస్థితి ఎలా

మిగతా 2వ పేజీలో...

## తెలంగాణ పల్లెల్లో పడకేసిన పాలన

- సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్న గ్రామాలు
- పల్లెల దుస్థితిపై కేసీఆర్ మండిపాటు



**హైదరాబాద్- నీలగిరివార్త :**
కాంగ్రెస్ పాలనలో పల్లెన్నీ పట్టించుకునే నాథుడే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. కేటీఆర్. రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో నెలకొన్న సమస్యలపై కేటీఆర్ స్పందించారు. అమ్మ పెట్టదు.. అడుక్క తిననివ్వదు.. అన్న చందంగా కాంగ్రెస్ పాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. పల్లెలు నాడు కేసీఆర్ పాలనలో ప్రగతి బాట పడితే.. నేడు 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధోగతి బాట పట్టాయని ధ్వజమెత్తారు. 14 నెలలుగా సర్పంచులు లేక కేంద్రం నిధులు ఆగిపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. 12,754 గ్రామ

మిగతా 2వ పేజీలో...

## ఇచ్చిన వాగ్దానాలు అడిగితే నిర్బంధాలా?

- అరెస్టు చేసిన ఆశావర్కర్లను వెంటనే విడుదల చేయాలి : హరీశ్‌రావు



**హైదరాబాద్- నీలగిరివార్త :**
అక్రమంగా అరెస్టు చేసిన ఆశా కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్‌చేశారు ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేయడమే వారు చేసిన నేరమా? వందల సంఖ్యలో పోలీసులను మోహరించి, బలవంతంగా వాహనాల్లో ఎక్కించి పోలీసు స్టేషన్లకు తరలించడం దుర్మార్గం అని మండిపడ్డారు. ఆశా సోదరీమణుల పట్ల ఈ ప్రభుత్వానికి ఎందుకింత నిర్బంధం,

మిగతా 2వ పేజీలో...

## ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయకచర్యలు

- సీనియర్ ఐఎఎస్‌కు పర్యవేక్షణ బాధ్యతలు
- సిఎస్‌ను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్- నీలగిరివార్త :**
ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటనలో సహాయక చర్యలను కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు జరిగిన సహాయక చర్యల్లో పురోగతిపై సీఎం రేవంత్ సోమవారం మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టన్నెల్ వద్ద ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. అనంతరం అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. టన్నెల్ వద్ద సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. నిపుణుల



కమిటీ సూచనలను తీసుకుంటూ కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు తీసుకుని రెస్క్యూ ఆపరేషన్‌లో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట

మిగతా 2వ పేజీలో...

## బీఆర్ఎస్ సభ వరంగల్‌లో కాదు!

- ఘట్‌కేసర్‌లో గులాబీ పార్టీ సభ
- ఎండల దృష్ట్యా వేదిక మార్పు
- భారీ జన సమీకరణకు కేటీఆర్ ప్లానింగ్

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
ఎండలు దంచికొడుతున్నాయి. మార్చి నెలలోనే రాష్ట్రవ్యాప్తంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదు అవుతున్నాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. సాధారణ స్థాయితో పోలిస్తే 3.3 డిగ్రీలు ఎక్కువగా ఉన్నాయని, ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండ ప్రభావం ఎక్కువగా ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఆవిర్భావ సభ వేదిక వరంగల్ నుంచి మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ కు మార్పు చేస్తున్నట్లు పార్టీనేతలు ప్రకటించారు. ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. పార్టీ రజితోత్సవ వేడుకల సందర్భం గా ఏప్రిల్ 27 వరంగల్‌లో భారీ బహిరంగసభను నిర్వహించాలని బీఆర్ఎస్ ప్లాన్ చేసిన సంగతి తెలిసిందే! ఈ బహిరంగ సభకు భారీ జనసమీకరణకు ప్లాన్ చేసింది బీఆర్ఎస్. ఇప్పటికే కేటీఆర్ జిల్లాల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ వస్తున్నారు కేటీఆర్.



## బీఆర్ఎస్ వేడుకలకు రూ.లక్ష విరాళం

**ఆదిలాబాద్ :**
ఆ గ్రామం బీఆర్ఎస్ పాలనలో జరిగిన మేలు మరువలేదు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయినా.. ఆ పార్టీ చేసిన మంచిని మరువలేదు. దీంతో ఆ పార్టీ నిర్వహించే రజతోత్సవ వేడుకలకు తమవంతు సాయాన్ని ప్రకటించి పార్టీకి ఆదర్శంగా నిలిచారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముక్రా (కే) గ్రామస్థులు ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు

మిగతా 2వ పేజీలో...

## ఉగాది సందర్భంగా పీ4 ప్రారంభం

- పేదలకు అండగా నిలవడమే లక్ష్యం
- రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి లేకుండా ఏర్పాట్లు
- వడదెబ్బ నివారణకు ప్రత్యేక చర్యలు
- అడవుల్లో మంటలు వ్యాపించకుండా అప్రమత్తం
- అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి- నీలగిరివార్త :**
ఉగాది సందర్భంగా అమరావతిలో పీ4 ప్రారంభం అవుతుందని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. సాయం అందించే చేతులకు వేదిక పీ4 అని అన్నారు. సంపన్నులు - పేదలను ఒకే చోటకు చేర్చడమే దీని లక్ష్యమని తెలిపారు. ఎన్నారైలతో సహా స్వచ్ఛందంగా ఎవరైనా ముందుకు రావొచ్చని కోరారు. పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్ట నర్ షిప్ పీ4 పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పీ4 విధానానికి తుదిరూపు ఇచ్చారు. పేదలకు అండగా నిలిచేవారు మార్గదర్శకులని, లబ్ధి పొందేది బంగారు కుటుంబం అని సీఎం చంద్రబాబు




పేర్కొన్నారు. మొదటి దశలో 20 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనున్నదని తెలిపారు. 2029 కల్లా పేదరికాన్ని నిర్మూలించాలనేది ప్రభుత్వ సంకల్పమని సీఎం స్పష్టం చేశారు. సంపన్నులు-పేదలను ఒకే చోటకు చేర్చడమే లక్ష్యంగా పీ-4 విధానాన్ని రూపొందించినట్లు చంద్రబాబు తెలిపారు. అ విధానంలో భాగస్వాములు కావడానికి ఎన్నారైలతో సహ ఎవరైనా స్వచ్ఛందంగా ముందుకు రావొచ్చన్నారు. ఈ విధానం అమలు తీరుపై సీఎం స్పష్టత ఇచ్చారు. పీ4 అమల్లో భాగంగా.. తొలుత గ్రామ, వార్డు సభల ద్వారా లబ్ధిపొందే కుటుంబాల జాబితా రూపొందిస్తారు. ఉగాది పండుగ రోజు అమరావతిలో పీ-4 విధానాన్ని ప్రారంభించనున్నట్లు సీఎం చెప్పారు. పేదరిక నిర్మూలన కోసం ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని, ఈ కార్యక్రమానికి ప్రభుత్వ పథకాలకూ ఎలాంటి సంబంధం లేదని చంద్రబాబు తెలిపారు.

**అధికారులతో సిఎం సమీక్ష**
వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. ఎక్కడా తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మరోవైపు, వేసవిలో తరచూ అడవుల్లో మంటలు వ్యాపించిన సందర్భాలు ఉన్న నేపథ్యంలో.. అడవుల్లో అగ్నిప్రమాదాలుపై అప్రమత్తంగా

మిగతా 2వ పేజీలో...



## ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించేది లేదు

- నెలాఖరు వరకు 25శాతం రాయితీతో అమలు
- త్వరలోనే భూముల విలువ పెంపు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

ఎల్ఆర్ఎస్ గడువు పొడగించే ఆలోచన లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్ఆర్ ఎస్ పర్మిషన్ ఇప్పుడు కాకుండా ఇళ్ళు కట్టేటప్పుడు కావాలంటే అప్పుడు వందశాతం ఎల్ఆర్ఎస్ కట్టాల్సి ఉంటుందని అన్నారు. 2లో

నీలగిరి వార్త
మంగళవారం
25- 03- 2025




# ఆర్ఎస్ఎస్ నీడలో దేశీయ విద్య

## జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో రాహుల్

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
భారతీయ విద్యావ్యవస్థనురాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) నాశనం చేస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. ఎన్ఇపి 2020, యుజిసి ముసాయిదా నిబంధనలు, పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా ఎన్ఎస్‌యుఐ సోమవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో చేపట్టిన నిరసనలో రాహుల్‌గాంధీ పాల్గన్నారు. విద్యార్థులనుద్దేశించి రాహుల్‌గాంధీ మాట్లాడారు. మన విద్యావ్యవస్థ ఆర్ఎస్ఎస్ చేతుల్లోకి వెళితే దేశం నాశనమౌతుందని, ఉపాధి అంతరించిపోతుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ నామినేట్ చేసిన అభ్యర్థులే ఇప్పుడు దేశమంతటా యూనివర్శిటీ-ల్లో వైస్ ఛాన్సలర్లుగా ఉన్నారని, ప్రస్తుతం రాష్ట్ర యూనివర్శిటీ-ల్లోనూ విసిలను ఆర్ఎస్ఎస్ నామినేట్ చేస్తోందని అన్నారు. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం అతి పెద్ద సమస్యగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని రోజుల క్రితం ప్రధాని కుంభమేళా గురించి ప్రస్తావించారు, కానీ ఉపాధి గురించి మాత్రం మాట్లాడలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ యువతను నిరుద్యోగులుగా మార్చిందని మండిపడ్డారు. ఉపాధి గురించి మోడీ ప్రభుత్వాన్ని నిలదీయాలని విద్యార్థులకు సూచించారు. దేశంలోని సంపదనంతా అంబానీ, అదానీలకు పంచిపెడుతోందని, అన్ని ప్రభుత్వ సంస్థలను ఆర్ఎస్ఎస్‌కు అప్పగించడం బిజెపి-ఆర్ఎస్ఎస్ మోడల్ లక్ష్యమని అన్నారు. మనమందరం ఐక్యంగా వారిని తిప్పికొట్టాలని అన్నారు.

# బోగీలో ఒంటరి యువతిపై అత్యాచారానికి యత్నం

## తప్పించుకునే క్రమంలో రైలునుంచి దూకిన యువతి

**హైదరాబాద్- నీలగిరివార్త :** ఎంఎంటిఎస్ రైలులో ఓ యువతిపై కామాంధుడు అత్యాచారం చేయడానికి ప్రయత్నించడంతో ఆమె రైలులో నుంచి బయటకు దూకడంతో తీవ్రంగా గాయపడింది. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా అల్వాల్ రైల్వే స్టేషన్ సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అనంతపురం జిల్లాకు చెందిన ఓ యువతి(23) మేడ్చల్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది.కొన్ని రోజుల నుంచి సెల్‌ఫోన్ పని చేయకపోవడంతో మరమ్మతు కోసం సికింద్రాబాద్‌కు వచ్చింది. సెల్‌ఫోన్ మరమ్మతు చేసుకొని సికింద్రాబాద్‌లో ఎంఎంటిఎస్‌లో మేడ్చల్‌కు బయలుదేరింది. మహిళల కోచ్‌లో ఆమె ఎక్కింది. బోగీలో ఉన్న ఇద్దరు మహిళలు అల్వాల్ దిగిపోవడంతో యువతి ఒంటరిగా ఉంది. ఇదు అదునుగా భావించిన ఓ యువకుడు ఆమెపై అత్యాచారం చేయడానికి ప్రయత్నించాడు. అతడి నుంచి తప్పించుకొనేందుకు ఆమె రైలు నుంచి కిందకు దూకింది. కొంపల్లి శివారులో రైల్వే బ్రిడ్జి సమీపంలో ఆమె త్రీవంగా గాయపడడం గమనించిన స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆమెను గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎస్ఆర్‌నగర్‌లో భారీ పేలుడు

## క్రిసెంట్‌కేఫ్ అండ్ బేకర్స్‌లో పేలిన సిలిండర్.. ఐదుగురికి గాయాలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**



ఎస్ఆర్‌నగర్ వద్ద భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు ధాటికి చుట్టూపక్కల ఉన్న వారు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. సోమవారం ఉదయం క్రిసెంట్ కేఫ్ అండ్ బేకర్స్‌లో సిలిండర్ భారీ శబ్దంతో పేలింది. పేలుడు ధాటికి షాప్‌లోని సామాగ్రి పూర్తిగా ఛిద్రమవ్వగా, ఐదుగురికి గాయాలయ్యాయి. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే ప్రమాద సమయంలో కేఫ్‌లో కస్టమర్లు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

# అక్రిడిటేషన్ల గడువు మళ్లీ పెంపు

## 3నెలల పాటు పొడిగింపు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువును మరో మూడు నెలల పాటు పొడిగించారు. ఈ మేరకు సమాచారశాఖ కమిషనర్ హరీశ్ ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 30వ తేదీతో ముగియనున్న అక్రిడేషన్ కార్డుల కాల పరిమితిని జూన్ 30వ తేదీ వరకు పొడిగించారు. అక్రిడేషన్ కార్డుల గడువును పొడిగించడం ఇది నాలుగోసారి. ఇప్పటికే అక్రిడేషన్ల పరిమితి, విధివిధానాలపై ప్రెస్ అకాడమి ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి ఓ నివేదిక సమర్పించారు.



# జగదీశ్‌రెడ్డి సస్పెండ్ ఎత్తేయాలని బీఆర్ఎస్ స్పీకర్‌కు వినతి

**హైదరాబాద్- నీలగిరివార్త :**
సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై ఉన్న సస్పెన్షన్ ఎత్తివేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిసి విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌ను కలిసిన వారిలో జగదీశ్ రెడ్డి, హరీశ్‌రావు, కేటీఆర్, గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, కల్వకుంట్ల డాక్టర్ సంజయ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, కేపీ వివేకానంద, అనిల్ జాదవ్, చింతా ప్రభాకర్, మాణిక్ రావు ఉన్నారు. శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మార్చి 13న అసెంబ్లీలో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సెషన్ పూర్తయ్యే వరకు సభ నుంచి జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు పేర్కొన్నారు. దీంతో ఈ బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకు జగదీశ్‌రెడ్డి సభకు హాజరయ్యే అవకాశం లేదు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ తీర్మానాన్ని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సభలో ప్రవేశపెట్టగా, జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు.

# టీబీజేపీ సారధిపై ఉత్కంఠ

- దక్షిణాదిన పట్టు కోసం బీజేపీ తీవ్ర ప్రయత్నం
- తెలంగాణ నుంచి తమ ప్రయత్నం ఆరంభం. హస్తినలో కసరత్తు.
- రెడ్డి వర్గానికి అవకాశం తక్కువని బీసీ వర్గానికే పదవి దక్కే అవకాశం
- తాను రేసులో లేను.. ఇస్తే వద్దనను : బండి సంజయ్

**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ వంటి నిర్ణయాలతో సామాజిక వర్గాలను ఆకర్షించేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. మాజీ సీఎం కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ తెలంగాణలో అలర్ట్ అయింది పార్టీకి కొత్త సారథిని నియమించే పనిలో పడింది. దక్షిణాదిన బీజేపీకి పట్టు చిక్కడం లేదు. కర్ణాటక మినహా ఎక్కడా అధికారంలోకి రాలేదు. అయితే పట్టు కోసం మాత్రం పట్టు వదలని విక్రమార్కుడిలా ప్రయత్నం చేస్తూనే ఉంది. ఈ క్రమంలో గతేడాది జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీఎన్నికల్లో టీడీపీ,జనసేన,బీజేపీ కలిసి పోటీ చేశాయి. విజయం సాధించాయి. దీంతో ఇప్పుడు మరో తెలుగు రాష్ట్రం తెలంగాణ పైనా బీజేపీ దృష్టి సారించింది. లోక్‌సభ ఎన్నికల్లో 8 పార్లమెంట్ స్థానాలు గెలిచింది. అసెంబ్లీ ఎన్నికల్లోనూ 8 స్థానాల్లో గెలిచింది. ఈ నేపథ్యంలో 2029 ఎన్నికల్లో అధికారంలోకి రావాలని భావిస్తోంది



ఏపీలో అమలు చేసిన వ్యూహం అమలు చేయాలని ఆలోచిస్తోంది. ఈ క్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి నియామకంలో ఊహించని రాజకీయ సమీకరణలు తెరపైకి వస్తున్నాయి.

**హస్తినలో కసరత్తు..**
దక్షిణ భారతంలో తెలంగాణ నుంచి తమ ఆపరేషన్‌ను ప్రారంభించాలని బీజేపీ భావిస్తోంది. ఈ లక్ష్యంతో ఢిల్లీలో చర్చలు జరిగి, కొత్త అధ్యక్షుడి నియామకంపై త్వరలో ప్రకటన వెలువడనుంది. అసెంబ్లీ ఎన్నికల్లో 8 సీట్లు, పార్లమెంట్ ఎన్నికల్లో మరో 8 సీట్లు సాధించిన బీజేపీ, సామాజిక సమీకరణల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటోంది. గతంలో బీసీ సీఎం నినాదంతో బీజేపీ ప్రచారం చేసినప్పటికీ, ఇప్పుడు అధ్యక్ష పదవి కోసం ఆచితూచి అడుగులు వేస్తోంది. బండి సంజయ్ స్థానంలో కిషన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత, పార్టీలో కీలక మార్పులకు సన్నాహాలు జరుగుతున్నాయి. అన్ని వర్గాలను కలుపుకొని నడిపే నాయకుడిని ఎన్నుకోవాలని పార్టీ నిర్ణయించింది. ఈ క్రమంలో ముదిరాజ్ వర్గానికి చెందిన ఎంపీ ఈటల రాజేందర్ పేరు ప్రముఖంగా వినిపిస్తున్నా, మురళీధర్ రావు, డీకే అరుణల పేర్లుకూడా ఆకస్మికం గా తెరపైకి వచ్చాయి. కేంద్ర మంత్రి గా కిషన్‌రెడ్డి, అసెంబ్లీ ఫ్లోర్ లీడర్‌గా ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఉండటంతో రెడ్డి వర్గానికి అవకాశం తక్కువనే అభిప్రాయం ఉంది. దీంతో బీసీ వర్గానికే అధ్యక్ష పదవి దక్కే అవకాశం కనిపిస్తోంది.

**తాను అధ్యక్ష రేసులో లేనన్న బండి**
ఇదే సమయంలో బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌పై దొంగ నోట్ల ముద్రణ ఆరోపణలు చేసిన ఆయన, తాను అధ్యక్ష రేసులో లేనని, ఇస్తే వద్దనని స్పష్టం చేశారు. గతంలో తాను అధ్యక్షుడిగా చేసిన పనితనాన్ని నిరూపించానని, కొందరు స్వప్రయోజనాల కోసం ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

**కిషన్‌రెడ్డి,బండి సంజయ్‌కు అధిష్ఠానం పిలుపు**
ఇదిలా ఉంటే తెలంగాణ అధ్యక్షుడి ప్రకటన కోసం బీజేపీ తెలంగాణలోని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సజంయ్‌ను హఠాత్తుగా ఢిల్లీకి పిలిచింది. దీంతో ఇద్దరు మంత్రులు తమ కార్యక్రమాలను రద్దు చేసుకుని ఆదివారం సాయంత్రం ఢిల్లీ బయల్దేరి వెళ్లారు. ఈ పరిణామాలతో బీజేపీ తుది నిర్ణయం ఎటువైపు మళ్లుతుందనే ఉత్కంఠ నెలకొంది.

# పార్లమెంట్ క్యాంటీన్‌లో అరకు కాఫీ స్టాల్

- ప్రారంభించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు
- హాజరైన మంత్రి పీయూష్ గోయల్

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
ఇకపై పార్లమెంట్‌లో ఎంపీలంతా అరకు కాఫీని రుచిచూసేలా స్టాల్‌ను ప్రారంభించారు. ఇందు కోసం సోమవారం క్యాంటీన్ సంగం-1లో అరకు కాఫీ స్టాల్‌ను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రారంభించారు.. కేంద్ర గిరిజన శాఖ మంత్రి జువల్ ఓరం, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితోపాటు కూటమి ఎంపీలంతా అరకు కాఫీ స్టాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అరకు కాఫీకి విస్తృత ప్రచారం కల్పించేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అవకాశం ఇవ్వడంతో... పార్లమెంట్ ఆవరణలో అరకు కాఫీ స్టాల్ అందుబాటులోకి వచ్చింది. 2 కాఫీ స్టాల్స్ ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇవ్వడంతో సంగం 1, 2 కోర్ట్ యార్డ్ వద్ద ఈ స్టాల్స్ ఏర్పాటు చేశారు.. దీనికి సంబంధించి సోమరవారం నుంచి కాఫీ స్టాల్స్ అందుబాటులోకి వచ్చాయి.. కాఫీ స్టాల్స్ ప్రారంభం కోసం



రెండ్రోజుల ముందే గిరిజన కోఆపరేటివ్ సొసైటీ అధికారులు ఢిల్లీకి వెళ్లారు. ఏపీ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కూడా అక్కడే ఉన్నారు. అరకు కాఫీకి ఈ స్థాయి గుర్తింపు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఏపీ గిరిజనుల కష్టాన్ని ప్రపంచం గుర్తించబోతున్నందుకు గర్వంగా కూడా ఉందని తెలిపారు. గిరిజనలుకు ఉపాధి కల్పించి, వారి కాఫీని ప్రమోట్ చేయడానికి చంద్రబాబు నిర్ణయం మేరకు ఇక్కడ కాఫీ స్టాల్ ఏర్పాటు చేశామని మంత్రి రమ్మోమన్ నాయుడు తెలిపారు. ఈ కాఫీ రుచి చాలా బాగుందని కేంద్ర మంత్రి కిరణ్ రిజు తెలిపారు. మంత్రి పీయూష్ గోయల్ కూడా అరకు కాఫీని అభినందించారు. మనమంతా ఈ కాఫీని ప్రమోట్ చేయాలన్నారు. అరకు కాఫీ కోసం చంద్రబాబు ఇప్పటికే ఎక్కడికి వెళ్లినా ప్రమోట్ చేస్తున్నారు.

# ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించేది లేదు

- నెలాఖరు వరకు 25శాతం రాయితీతో అమలు
- త్వరలోనే భూముల విలువ పెంపు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్- నీలగిరివార్త :**
ఎల్ఆర్ఎస్ గడువు పొడగించే ఆలోచన లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ పర్మిషన్ ఇప్పుడు కాకుండా ఇళ్ళు కట్టేటప్పుడు కావాలంటే అప్పుడు వందశాతం ఎల్ఆర్ఎస్ కట్టాల్సి ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్‌కు ఆశించిన మేర స్పందన ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ స్కీమ్‌పై మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎల్ఆర్ఎస్ స్కీమ్ గడువు మార్చి 31 వరకు ఉందని, ఆలోపు చేసుకున్న వారికి 25 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని తెలిపారు. సోమవారం మీడియా ప్రతినిధులతో మంత్రి చిట్ చాట్ నిర్వహించారు. ఈ




సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో భూవిలువలను పెంచబోతున్నామని తెలిపారు. త్వరలో భూసర్వే కోసం ప్రతీ మండలానికి సర్వేయర్, డిప్యూటీ సర్వేయర్‌ను నియమిస్తామని.. అలాగే లైసెన్డ్ సర్వేయర్‌లకు అవకాశం ఇస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది లైసెన్డ్ సర్వేయర్లు ఉన్నారని వీరికి శిక్షణ ఇచ్చి అవకాశం కల్పిస్తామన్నారు. సాదాబైనామాల విషయంలో కొత్త దరఖాస్తు లను స్వీకరించమని తేల్చి చెప్పారు. పాత దరఖాస్తులలో 13 లక్షల అప్లికేషన్లను గత ప్రభుత్వం తరస్కరించిందని దరఖాస్తు తిరస్కరణకు గురైనవారు అప్పిలేట్ ఆథారిటీలో అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. కేంద్రం ప్రధాని అవాస్ యోజన కింద అర్బన్ ఏరియాలో 1 లక్ష 13 వేల ఇళ్లను మంజూరు చేశామని చెప్పారు. అర్బన్ ఏరియాలో కట్టే ఇళ్లకు కేంద్రం రూ. 1.50 లక్షలు మాత్రమే ఇస్తుందని.. మిగతాది రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని తెలిపారు. రూరల్ ఏరియాకు సంబంధించి కేంద్రం ఇంకా ఎలాంటి క్లారిటీ- ఇవ్వలేదని పేర్కొన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డితో విభేదాలు ఉన్నట్లు జరుగుతోన్న ప్రచారంపై మంత్రి పొంగులేటి స్పష్టత ఇచ్చారు. తనకు, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి మధ్య ఎలాంటి సమస్య లేదని చెపా-ఁరు. అనిరుధ్ రెడ్డితోనే కాకుండా ఇతర ఏ ఎమ్మెల్యేతో కూడా విభేదాలు లేవని వివరణ ఇచ్చారు.

# ఉగాదికే ముహూర్తం?

**మొదటిపేజీ తరువాయి..**
వ్యక్తమవుతున్నాయి. ఇక కొత్త పదవులు ఉగాదికల్లా ఖరారు చేస్తారా? లేదా మరింత సమయం తీసుకుంటారా? అనే సందేహాలు లేకపోలేదు. ఆశావహులు అధిక సంఖ్యలో ఉండడంతో దక్కని వారు ఎలా స్పందిస్తారనే అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని, వారికి మరేదైనా పదవి కట్టబెట్టేలా హామీ ఇచ్చి బుజ్జగించిన తర్వాతే.. తుది జాబితాకు ఆమోదం తెలిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**ఆశావాహులు వీరే!**
మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంత్రి పదవి ఆశిస్తున్న జాబితాలో ఉన్నారు. వీరంతా ఎవరికి వారు తమకే పదవి లభిస్తుందనే ధీమాలో ఉన్నారు. వీరితోపాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి సీనియర్ నాయకుడు ప్రేమ్ సాగర్‌రావు, మరో వైపు వివేక్, వినోద్ సైతం రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఎవరికి వారు లాబీయింగ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆశలు పెట్టుకున్నారు. జిల్లాలోనే సీనియర్ ఎమ్మెల్యే కావడం వైఎస్ఆర్ హయాంలోనే మంత్రిగా పనిచేసిన అనుభవం ఉండటంతో తనకు ఈసారి మంత్రివర్గంలో చోటు ఖాయంగా భావిస్తున్నారు.

# ఉగాది సందర్భంగా పీ4 ప్రారంభం

**మొదటిపేజీ తరువాయి..**
ఉండాలన్నారు.. డ్రోన్లతో పర్యవేక్షించాలని అధికారులకు సూచిం చారు. రాష్ట్రంలో ఎండ తీవ్రతపై ఎప్పటికప్పుడు ప్రజలను అలర్ట్ చేయాలని అధికారులకు సూచించారు. రోజువారీగా నమోదవుతున్న ఉష్ణోగ్రతల సమాచారాన్ని మొబైల్ అలర్ట్స్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ మేరకు వేసవి ప్రణాళికపై డిజాస్టర్ మేనేజ్‌మెంట్, పంచాయతీ రాజ్, మున్సిపల్, వైద్యారోగ్య శాఖల అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.. రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి కనిపించకూడదని స్పష్టం చేశారు.. ముందస్తు జాగ్రత్తలతో తీసుకోవడం ద్వారా వడదెబ్బ మరణాలు తగ్గించాలన్నారు. తీవ్ర వడగాలులు వీచే అవకాశమున్న ప్రాంతాల్లో మజ్జిగ కేంద్రాలు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అడవుల్లో అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని.. ఎప్పటికప్పుడు డ్రోన్లతో పరిస్థితిని పర్యవేక్షించాలని సీఎం సూచించారు. పశువుల కోసం గ్రామాల్లో రూ.35 కోట్లతో 12,138 నీటితొట్ల నిర్మాణం జరగాలని ఆదేశించారు.. ఇక, ఎండల తీవ్రత దృష్ట్యా.. పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలని స్పష్టం చేశారు.. ఎండ వేడిమికి విద్యార్థుల్లో డీహైడ్రేషన్ ముప్పును నివారించేందుకు వీలుగా స్కూళ్లలో వాటర్ బెల్ మోగించాలని తెలిపారు.

# బీఆర్ఎస్ వేడుకలకు రూ.లక్ష విరాళం

**మొదటిపేజీ తరువాయి..**
రూ. 1,02,003 విరాళాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అందజేయాలని నిర్ణయించారు సోమవారం మాజీ సర్పంచ్ మీనాక్షి ఆధ్వర్యంలో గ్రామస్థులు ఇంటింటికి విరాళాలు సేకరించారు. బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో గ్రామంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని గ్రామస్తులు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాల ఫలితంగా తమకు ఉపాధి ఎంతో మెరుగుపడిందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి రుణపడి ఉన్న తాము వరంగల్ సభకు అందరం వెళ్లామని నిర్ణయించారు.

# తెలంగాణలో మరో ఎన్నిక

**మొదటిపేజీ తరువాయి..**
సంబంధించిన నోటిఫికేషన్ ను విడుదల చేయనున్నారు. అదే రోజు నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అవుతుంది. ఏప్రిల్ 4వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. నామినేషన్ల స్క్రూటిని 7న ఉంటుంది. నామినేషన్లను విత్ డ్రా చేసుకునేందుకు ఏప్రిల్ 9 లాస్ట్ డేట్. అదే నెల 23న ఎన్నిక నిర్వహిస్తారు. ఆ రోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ఉంటుంది. కౌంటింగ్‌ను ఏప్రిల్ 25న నిర్వహించి విజేతను ప్రకటిస్తారు.

# హైడ్రాపేరుతో దందాలు చేస్తే కఠిన చర్యలు

**మొదటిపేజీ తరువాయి..**
తెలిపారు. ఈ విషయంపై చర్యలు ప్రారంభించినట్లు చెప్పారు. ఒక్క వంశీరామ్ బిల్డర్స్ మాత్రమే గాకుండా, రాజ్‌పుష్ప వంటి బిల్డర్స్‌కు కూడా బఫర్ జోన్లలో డంపింగ్ చేశారని రంగనాథ్ తెలిపారు. వారందరికి ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. హై డ్రా పేరుతో సెటిల్ మెంట్లు- చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే చాలా కేసులు నమోదయ్యాయని అలాంటి అధికారులు ఉంటే ఉద్యోగం నుంచి తొలగిస్తామని రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు.

# అమెరికాలో తెలుగు యువకుడి దారుణం

## ఉద్యోగం పోవడంతో యువకుడి ఆత్మహత్య

**విజయవాడ- నీలగిరివార్త :**
అమెరికాలో ఉంటూ ఉద్యోగం పోయిందనే బాధతో, ఆర్థిక ఇబ్బందులతో ఓ తెలుగు యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతని మృతదేహాన్ని స్వదేశంకు తీసుకువచ్చేందుకు విరాళాలు కావాలని అతని సోదరుడు పెట్టిన పోస్టుతో ఈ విషయం బయటకు వచ్చింది. కృష్ణ జిల్లా గుడివాడ రూరల్ దొండపాడుకు చెందిన అభిషేక్ కొల్లి, అతని సొందరుడు అరవింద్‌తో కలిసి పదేళ్ల క్రితం అమెరికా వెళ్లి అక్కడ ఉద్యోగం చేస్తున్నారు. ఏడాది కిందట అతనికి వివాహం జరిగింది. భార్యతో కలిసి అరిజోనా రాష్ట్రం ఫీనిక్స్‌లో ఉంటున్నాడు. అయితే ఇటీవల కాలంలో అభిషేక్ ఉద్యోగం పోయింది. దీంతో ఆర్థిక ఇబ్బందులు వచ్చాయి. ఆ ఇబ్బందులు తట్టుకోలేక.. డిప్రెషన్‌లోకి వెళ్లిన అతను శనివారం ఇంటి నుంచి వెళ్లి మళ్లీ తిరిగి రాలేదు. దీంతో అభిషేక్ భార్య ఆందోళన చెంది.. చుట్టుపక్కల వాళ్లకు సమాచారం ఇచ్చింది. దీంతో అంతా కలిసి గాలించారు. ఈ క్రమంలో పోలీసులు ఫిర్యాదు చేయడంతో వాళ్లు, వాలంటీర్లతో చుట్టుపక్కల అంతా గాలించారు. చివరకు అభిషేక్ మరణాన్ని అతని సోదరుడు అరవింద్ ధృవీకరించాడు. తన సోదరుడు అభిషేక్ మృతదేహాన్ని ఇండియా తీసుకుపోయేందుకు అరవింద్ గో ఫండ్ మీలో విరాళాలు సేకరిస్తున్నాడు.

# ఎంపిలకు భారీగా పెరిగిన వేతనాలు

**మొదటిపేజీ తరువాయి..**
ఎంపీల జీతాన్ని దాదాపు 24శాతం మేర పెంచారు. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే ప్రతి నెలా అందే వేతనాలు, పెన్షన్లును కూడా కేంద్రం పెంచింది. దీంతో ఒక్కో ఎంపీ వేతనం నెలకు రూ.లక్ష నుంచి రూ. 1.24లక్షలకు పెరగనుంది. సిట్టింగ్ సభ్యుల రోజువారీ భత్యాన్ని రూ. 2వేల నుంచి 2,500కు పెంచుతున్నట్లు అందులో పేర్కొంది. మాజీ పార్లమెంటు సభ్యులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌ను రూ. 25వేల నుంచి రూ. 31వేలకు పెంచుతున్నట్లు నోటిఫికేషన్‌లో వెల్లడించింది. పెంచిన ఈ వేతనాలను 2023 ఏప్రిల్ 1 నుంచి వర్తింపజేస్తున్నట్లు తెలిపింది. పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో పెట్టుకని ఈ పెంపును వర్తింప చేశారు. దీంతో ఖజానాపై భారీగానే భారం పడనుంది.

# ఇచ్చిన వాగ్దానాలు అడిగితే నిర్బంధాలా?

**మొదటిపేజీ తరువాయి..**
ఎందుకింత నిరంకుశత్వం? ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు దక్కుతున్న గౌరవం ఇదేనా? హామీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మోసాన్ని 15 నెలల్లోనే అన్ని వర్గాల ప్రజలు గుర్తించారన్నారు. కాంగ్రెస్ చేసిన నయ వంచనపై ఎక్కడిక్కడ నిలదీస్తున్నారని పేర్కొన్నారు. నిలదీత నుంచి తప్పించుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తూ తప్పించుకుంటుందని ఎద్దేవా చేశారు. గొంతెత్తిన వారిని అక్రమంగా అరెస్టులు చేస్తూ, అప్రజాస్వామిక పాలన కొనసాగిస్తున్నది అని హరీశ్‌రావు తెలిపారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచింది, రెండు పూర్తి స్థాయి బడ్జెట్లను ప్రవేశపెట్టింది. ఇంకా ఎన్నాళ్లూ హామీలు అమలు చేయకుండా సాకులు చెబుతారు రేవంత్ రెడ్డి గారూ.. ఎన్నికల హామీ ప్రకారం, ఆశా వర్కర్ల వేతనాలను వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు.

# కరెక్టుగా దిద్దలేదు!

**మొదటిపేజీ తరువాయి..**
783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షకు మొత్తం 2.36 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఇక 1,365 గ్రూప్-3 సర్వీస్‌ల పోస్టుల భర్తీ కోసం రాత పరీక్షలు నిర్వహించింది. గత ఏడాది నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 రాత పరీక్షలు జరిగాయి. ఈనెల 14న గ్రూప్-3 ఫలితాలను టీ-జీపీఎస్సీ విడుదల చేసింది.

# తెలంగాణ పల్లెల్లో పడకేసిన పాలన

**మొదటిపేజీ తరువాయి..**
పంచాయతీల్లో పాలన పడకేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని.. దీంతో గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఒకవైపు తాగునీరు, మరోవైపు విద్యుత్ కోతలు ప్రజలను వెంటాడుతున్నాయని అన్నారు. హరితహారం మొక్కల హాహాకారాలు.. పంచాయతీల నిర్వహణకు కార్యదర్శుల ఆపసోపాలు పాడుతున్నారని పేర్కొన్నారు. హరితహారంలో మొక్కలు నాటించి గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం నిర్వహణ, మొక్కల సంరక్షణకు ట్రాక్టర్ల ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. వైకుంఠధామాలు, పల్లెప్రకృతి వనాల ఏర్పాటుతో దేశానికే అదర్శంగా నిలిచి అవార్డులు అందుకున్న తెలంగాణ పల్లెలు.. నేడు కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యంతో నిధులు లేక వెల వెలబోతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.

# రోజురోజుకూ మహిళలకు రక్షణ కరువు

**మొదటిపేజీ తరువాయి..**
ఉందని రైల్వే ఎస్పీ వద్ద ఎమ్మెల్సీ కవిత ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలపై అత్యాచార ఘటనలు రోజురోజుకూ ఎక్కువ అవుతున్నాయని, ఎక్కడా భద్రత లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎంఎంటీఎస్, మెట్రో రైలులో కూడా వేధింపులు జరగటం బాధాకరమని, ఇప్పటికైనా లోకల్ రైల్లోనూ భద్రతను పెంచాలని ఆమె డిమాండ్‌చేశారు. మహిళలకు భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని తాము పదేపదే చెబుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల భద్రతపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని కవిత డిమాండ్ చేశారు.

# ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయకచర్యలు

**మొదటిపేజీ తరువాయి..**
సమీపంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గర ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రిటైనింగ్ వాల్ కడుతుండగా 14వ కిలో మీటర్ వద్ద 3 మీటర్ల మేర పైకప్పు కుంగిపోయింది.. రిటైనింగ్ వాల్ కూలి టన్నెల్‌లో రింగులు విరిగిపడడంతో.. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ ఘటనలో 8 మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకుపోయారు. భారీగా బురద, నీరు ఉబకడంతో పాటు- ధ్వంసమైన టన్నెల్ బోరింగ్ మిషన్ పరికరాలు రెస్క్యూ ఆపరేషన్ ఛాలెంజింగ్‌గా మారాయి. అయినప్పటికీ సహాయక బృందాలు తీవ్రంగా కృషి చేసి ఘటన స్థలం వద్దకు చేరుకున్నాయి. టన్నెల్ వద్ద దాదాపు నెల రోజులుగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఎట్టకేలకు 16వ రోజు ఓ కార్మికుడి డెడ్ బాడీని వెలికితీశాయి. మిగిలిన ఏడుగురి మృతదేహాలను బయటకు తీసేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

మంగళవారం 25-3-2025





## ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల విజ్ఞాపనలు స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ రోజు పలు సమస్యలపై (131) అర్జీలు రావడం జరిగాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ , ప్రజావాణిలో వచ్చిన అర్జీల పెండెన్సీలను సంబంధిత అధికారులు పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటివరకు 20,370 అర్జీలు రాగా, ఆయా అధికారులు పరిశీలించి 19,567 అర్జీలను పరిష్కరించడం, చర్యలు తీసుకోవడం జరిగిందని, 803 అర్జీలు పెండింగులో ఉన్నాయని, వాటిని వచ్చే వారం లోగా పరిష్కరించాలని అన్నారు. అదేవిధంగా పెండింగులో ఉన్న ధరణీ దరఖాస్తులను పరిశీలించి డిస్పోజ్ చేయాలని తహసీల్దార్లు, ఆర్డీఓ లను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సిద్ధంగా ఉంటే వెంటనే మార్క అవుట్ ఇవ్వాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు పరిశీలించాలని, ఎంపీడీఓ లు, ఎంపీఓ లు పర్యవేక్షించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ మాట్లాడుతూ, రేషన్ కార్డుల కొరకు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న వాటిని రెవిన్యూ ఇన్స్పెక్టర్ ద్వారా, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వాటిని ఎంపీడీఓ కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ లు విచారణ చేయాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ వీణ, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టిబి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి: కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్






నీలగిరి వార్త, సూర్యాపేట:-

టిబి వ్యాధి నిర్మూలన మన ధ్యేయమని, టీబీ నుండి మన జిల్లాను విముక్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. అందరి సహాయ సహకారాలు ఎప్పుడు అందించాలని టిబిని నియంత్రించుటలో అందరూ భాగస్వాములు కావాలని అందరిచే ప్రతిజ్ఞను చేయించారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం పురస్కరించుకొని కలెక్టరేట్ ఐడిఓసి లో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. టిబి నిర్మూలన కార్యక్రమంలో మనకు కావలసిన అన్ని సదుపాయాలు మన జిల్లాలో అందుబాటులో ఉన్నాయని, కేవలం మందులే కాకుండా వారికి తగినటువంటి పోషకాహారం కిట్టులు కూడా పంపిణీ చేస్తున్నారని ఇలాంటి కార్యక్రమాలను వ్యాధిగ్రస్తులు ఎవరైతే ఉన్నారో వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టీబీ వ్యాధిపై అందరికీ అవగాహన కలిగి ఉండాలని అవగాహన కలిగి ఉన్న ప్రతి ఒక్కరు మరి ఒక్కరికి సమాచారాన్ని చేరవేయాలని చెప్పారు. వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో జిల్లాలోని ఆరు6 టిబి యూనిట్స్ యూనిట్స్ డిపి పిఎం 1 ఒకరు ఎస్ టి ఎస్ 6, ముగ్గురిని భాగస్వామ్యు లైనటువంటి ప్రాజెక్ట్ ఆఫీసర్స్ డాక్టర్స్ వైద్య సిబ్బందిని అభినందించారు. ప్రస్తుతం మన జిల్లాలో 491 వ్యాధిగ్రస్తులు ఉన్నారని వారికి పోషణ కిట్స్ కూడా అందజేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం మాట్లాడుతూ జిల్లాలోని అన్ని టీవీ యూనిట్లలో మందులు ఎప్పుడూ అందుబాటులో ఉండి వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఒకసారి మందులు వాడిన వ్యాధిగ్రస్తులు మధ్యలో మందులను నిలిపివేయరాదని అన్నారు. తగు జాగ్రత్తలు తీసుకుంటే టీవీ గురించి భయపడాల్సిన పనిలేదని, వ్యాధిగ్రస్తులు తమని తాము కాపాడు కుంటూ ఇతరులకు వ్యాధి సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నిక్షయ్ 100 రోజుల కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది 1983 పోషక ఆహార కిట్లను పంపిణీ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రసాద్ రావు, డి పి పీఎం సోనీ మొదలగు వారు పాల్గొన్నారు.

## డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన

నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్..



హుజూర్ నగర్ పి. యస్ .పరిధిలో సోమవారం ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు హుజూర్ నగర్ సి ఐ చరమంద రాజు , యస్ ఐ ముత్తయ్య గ్రీన్ ఉడ్ ఉన్నత పాఠశాల లో సైబర్ నేరాలపైన, ఆన్ లైన్ బెట్టింగ్, గంజాయి, డ్రగ్స్ మత్తు మందులపై, పోలీసు కళాభృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. యస్ ఐ. ముత్తయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్పి కె నరసింహ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, ఆన్ లైన్ బెట్టింగ్స్,గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా.ఎ టి యం కార్డ్ వివరాలు, ఓటీపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అనివేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్ధిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఉడ్ పాఠశాల ప్రిన్సిపల్ తుమ్మ మర్రెడ్డి గారు,వైస్ ప్రిన్సిపాల్ కె మారయ్య, హెడ్ కానిస్టేబుల్ రాములు నాయక్,కానిస్టేబుల్ జహీరుద్దీన్, వినోద్,ఉపేందర్,హోం గార్డ్ విజయ్, పోలీస్ కళాబృందం ఇన్చార్జ్ యల్లయ్య, గోపయ్య గురులింగం, ఈశ్వర చారి, కృష్ణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకై వాల్ పోస్టర్లు ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ

- మాదకద్రవ్యాల నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి
- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్
- మాదక ద్రవ్యాలు, గంజాయి, మత్తు పదార్థాలను పూర్తిగా రూపు మాపాలి
- ప్రతి ఒక్కరూ గంజాయి నిర్మూలనలో జిల్లా పోలీసులకు సహకరించాలి
- జిల్లా ఎస్పి శ్రీ యం. రాజేష్ చంద్ర





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని మిని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి నార్కో- కో ఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... మాదక ద్రవ్యాల ప్రభావానికి జిల్లా ప్రజలు దూరంగా ఉండేలా పోలీస్, విద్యా, వైద్య ఆరోగ్య, ఎక్సైజ్, వ్యవసాయ, డ్రాగ్స్ నియంత్రణ మరియు అటవీశాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు మరియు కళాశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను వేయడం జరిగిందని అదేవిధంగా పాఠశాలలలో మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలపై చిన్నారులకు క్విజ్, ఉపన్యాసం, వ్యాస రచన పోటీలను నిర్వహించాలని అన్నారు.

మాదకద్రవ్యాల ప్రలోభాలకు గురైన వారికి కౌన్సిలింగ్ మరియు ట్రీట్మెంట్ ఇచ్చేందుకు కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ప్రత్యేక సదుపాయం ఉందని దానిని ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు. వ్యవసాయ అధికారులు, అటవీశాఖ అధికారులు గంజాయి సాగు జరగకుండా చూడాలని అన్నారు. వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా డ్రగ్స్ నియంత్రణపై అవగాహన కల్పించాలని అన్నారు.

జిల్లా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటివరకు 05 గంజాయి కేసులను నమోదు చేయడం జరిగిందని కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్, బిచ్కుంద, భిక్నూర్, మరియు దేవనిపల్లి పోలీస్ స్టేషన్లో పరిధిలో కేసులు నమోదు అవుతున్నాయని అన్నారు. మాదకద్రవ్యాలకు విద్యార్థులు, ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు వైపు ముందుకు సాగాలన్నారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడడం వలన క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందని, నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న విషయం గమనించాలని పేర్కొన్నారు. తద్వారా కుటుంబ సభ్యుల సత్సంబంధాలుకు దూరమవుతారని అన్నారు. చెడు అలవాట్లకు బానిసై, యువత చెడిపోవద్దని ఆయన సూచించారు. జిల్లాలో కల్లు దుకాణాలపై ప్రత్యేక నిగా పెట్టి ఫుడ్ సేఫ్టీ, డ్రగ్ ఇన్స్పెక్టర్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్, పోలీస్ డిపార్ట్మెంట్ మరియు సంబంధిత డిపార్ట్మెంట్లు కలిసి కల్లు దుకాణాలు చెక్ చేసి వాటిని శాంపుల్ సేకరించి ల్యాబ్ పంపి, వచ్చిన రిపోర్టుల ఆధారంగా ఆల్ఫాజోలం గుర్తించినట్లయితే కేసులు నమోదు చేయాలని జిల్లా ఎస్పీ తెలిపినారు. అదేవిధంగా పోలీస్ కళాబృందం ద్వారా మరియు ఇతర శాఖల సమన్వయంతో మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగి నష్టాలను ప్రజలకు తెలియజేసి వారిలో అవగాహన తీసుకురావాలని మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా దాని నుండి ఆదిలోనే తుంచి వేయాలని కోరారు. ఎవరైనా నిషేధిత మాదక ద్రవ్యాల యొక్క సమాచారాని తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్ సమాచారం తెలిస్తే సెల్ నెం. 8712686133 లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాలు విక్రయించిన, తీసుకున్న వారికి కఠిన శిక్షలు తప్పవు అని ఎస్పీ తెలిపారు. అనంతరం యాంటీ డ్రగ్స్ కి సంబంధించిన అవగాహన వాల్ పోస్టర్ను ఆవిష్కరించిన్నారు. ఈ సమావేశంలో చైతన్య రెడ్డి ఏఎస్పి కామారెడ్డి, ఆర్టిఓ శ్రీనివాస్ రెడ్డి, డీఈఓ రాజు, ఎక్సైజ్ సూపరింటిండెంట్ హన్మంతు రావు , జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ , డ్రగ్ ఇన్స్పెక్టర్ రాజా రెడ్డి, డిస్ట్రిక్ట్ ఇంటర్మీడియట్ అధికారి షేక్ సలాం, సి డబ్ల్యూ సి స్వర్ణలత, జిల్లా అటవీ శాఖ అధికారి, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రివర్గ విస్తరణ.. విజయశాంతికి హోంశాఖ?

**ఢిల్లీ పెద్దల నిర్ణయం...**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కర్తవ్యం సినిమాలో ఆమెది పవర్ ఫుల్ పోలీస్ క్యారెక్టర్. కట్ చేస్తే ఇప్పుడు ఏకంగా పోలీసు శాఖకే మంత్రి కాబోతున్నారట. అవును.. హైకమాండ్ కోటాలో ఎమ్మెల్సీ అయిన విజయశాంతి కి మంత్రివర్గంలోనూ చోటు దక్కనుందని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి.క్యాబినెట్లో రాములమ్మకు బెర్త్ కన్ఫర్మ్ కావడంతో పాటు ఆమెకు హోంశాఖను ఇస్తారని అంటున్నారు. విజయశాంతికి ఇప్పటికే కాంగ్రెస్ హైకమాండ్ హామీ ఇచ్చిందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే అమాత్య పదవిపై ఆశలు పెట్టుకున్న వారికి ఇప్పుడుహా విజయశాంతి భయం పట్టుకుందట. తెలంగాణ కాంగ్రెస్ రాజకీయం ఎవరికీ అంతు చిక్కదు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా ఒక్కసారిగా విజయశాంతి తెరపైకి రావడంతో అంతా ఆశ్చర్యపోయారు. ఏం జరిగిందో తెలియదుకానీ ఇలా ఢిల్లీ వెళ్లి అలా ఎమ్మెల్సీ టిక్కెట్ తెచ్చుకుంది రాములమ్మ. ఇంకేముంది కళ్లు మూసి తెరిచేలోగా ఎమ్మెల్సీ అయిపోయింది విజయశాంతి.

ఇదంతా ఎలా జరిగింది, హఠాత్తుగా విజయశాంతి ఎలా తెరపైకి వచ్చారు, అధిష్టానం ఆలోచన ఎంటీ అన్నది సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్తో సహా కాంగ్రెస్ నేతలెవ్వరికి అంతుపట్టడం లేదన్న చర్చ జరుగుతోంది. అయితే కథ అంతటితో ఆగిపోలేదన్న టాక్ వినిపిస్తోంది. అసలైన సీన్ ముందుందంటున్నారువిజయశాంతి ఆల్ ఆఫ్ సడెన్గా ఎమ్మెల్సీ కావడం నుంచి ఇంకా తేరుకోని తెలంగాణ కాంగ్రెస్ నేతలకు..మరో షాకింగ్ న్యూస్ రాబోతోందని తెలుస్తోంది. రేపోమాపో జరిగే మంత్రివర్గ విస్తరణలో రాములమ్మకు అవకాశం ఇస్తారని అంటున్నారు. విజయశాంతిని క్యాబినెట్లోకి తీసుకోవాలని కాంగ్రెస్ అధిష్టానం ఇప్పటికే డిసైడ్ అయిందని..ఆమెకు మంత్రివర్గంలో చోటు ఇవ్వడమే కాదు ఏకంగా హోంమంత్రి పదవి కట్టబెట్టాలని హైకమాండ్ నిర్ణయించినట్లు చర్చ జరుగుతోంది. ఈ మేరకు వియశాంతికి హామీ ఇచ్చారని చెబుతున్నారు. రాములమ్మను మంత్రివర్గంలోకి తీసుకోవడం కన్ఫర్మ్ అయ్యిందని, సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్లో మరింత క్లారిటీ వస్తుందని అంటున్నారు.

విజయశాంతికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంతో ఆశావాహులు నీరుగారిపోయారు. విజయశాంతి డైరెక్ట్ అధిష్టానం కోటాలో ఎమ్మెల్సీ దక్కించుకోవడం సహజంగానే చాలామందికి మింగుడుపడటం లేదు. ఇక ఇప్పుడు ఆమెకు మంత్రిపదవి కూడా ఇస్తున్నారనగానే అమాత్య పదవిపై ఆశలు పెట్టుకున్నవాళ్లు ఆందోళన చెందుతున్నారట.

**ఏడాదిన్నరగా ఎప్పటికప్పుడు వాయిదా..**

మంత్రి పదవుల ఆశావహులకు ఇప్పుడు రాములమ్మ భయం పట్టుకున్నట్టు తెలుస్తోంది. ఏడాదిన్నరగా ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తున్న క్యాబినెట్ విస్తరణకు లైన్ క్లియర్ అయ్యిందన్న సమాచారం సంతోషం కలిగిస్తే..విజయశాంతి సీన్లోకి రావడంతో ఏం జరుగుతుందోనన్న ఉత్కంఠ కొనసాగుతోందట. విజయశాంతి క్యాబినెట్ రేస్లోకి రావడంతో ఎక్కడ తమ అవకాశాన్ని తన్నుకుపోతారోనన్న భయం ఆశావహులను వెంటాడుతోందట.సామాజిక సమీకరణాల పరంగా చూసుకుంటే తెలంగాణ క్యాబినెట్లో బీసీలకు మరో మంత్రి పదవి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో విజయశాంతికి బీసీ కోటాలో మంత్రి పదవి కట్టబెట్టేందుకు హైకమాండ్ సిద్ధమైనట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో బీసీ కోటాలో మంత్రి పదవి రేసులో ఉన్న నేతల్లో ఆందోళన నెలకొందట.ఇక ఢిల్లీ పెద్దలు హామీ ఇచ్చినందువల్లే మంత్రి పదవిపై విజయశాంతి ధీమాగా ఉన్నారని, పైగా తనకు హోంశాఖనే దక్కుతుందని సన్నిహితుల దగ్గర చెప్పుకుంటున్నారట. ఏదేమైనా ఇలా వచ్చి అలా ఎమ్మెల్సీ అయిన విజయశాంతికి క్యాబినెట్లో చోటు దక్కుతుందని, అదీ హోంశాఖ అని ప్రచారం జరుగుతుండటం మాత్రం కాంగ్రెస్ వర్గాల్లోనే కాదు తెలంగాణ రాజకీయాలో చర్చనీయాంశంగా మారింది.



## అలుపెరుగని వీరుడు ఆర్కే..

**సోషల్ సైంటిస్ట్ మేడ ప్రవీణ్ కుమార్...**


కూకట్ పల్లి మార్చి 24 నీలగిరి వార్త

పోలం సుదర్శన్ రెడ్డి ఏ ఆర్కే ఏ రామకృష్ణ . ఈ పేరు వింటేనే విప్లవ శ్రేణులకు, విప్లవ స్వాప్నికులకు ఒక మధురానుభూతి, ఒక గుండె ధైర్యం. రెండు దశాబ్దాల పాటు ఓరుగల్లు విప్లవోద్యమంలో చెరగని ముద్ర వేసి ఎన్నో ఎన్కౌంటర్ ల నుండి ప్రజల సహకారంతో చాకచక్యంగా తప్పించుకొని శత్రువు గుండెల్లో నిదురించి ఎందరో ప్రజా వ్యతిరేకులను, పాలక వర్గాలను ప్రజా కోర్టులో శిక్షించిన అలుపెరుగని విప్లవ యోధుడు కామ్రేడ్ ఆర్కే.

వరంగల్ జిల్లాలోని మొగిలిచెర్ల గ్రామంలో పోలం నర్సింహారెడ్డి- పూలమ్మ దంపతులకు జన్మించారు. పుట్టిన కొద్ది రోజులకే తల్లి ప్రేమకు దూరం అయ్యారు. ప్రాథమిక విద్యను ఆత్మకూరు లో ఉన్నత విద్యను వరంగల్ లో పూర్తి చేసారు. లాల్ బహదూర్ కళాశాల ములుగు రోడ్డు లో పొల్టి సైన్సు చదివి ఆ చదువు లో ముందుండే వాడు. ఈ చదువులు బూర్జువ చదువులు అని , అవి పేదరికాన్ని నిర్మూలించవని దోపిడీ వర్గానికి అనుకూలమైన చదువులు అని, ఇలాంటి చదువులు తనకు వద్దు అని ప్రజలకు ప్రత్యక్ష సేవే, ప్రజా పోరాటం ద్వారానే సమసమాజ స్థాపన,వర్గ రహిత సమాజం స్థాపన సాధ్యం అని, ఆర్ ఇ సి విద్యార్థి కామ్రేడ్ శ్యాం సాన్నిహిత్యం తో పీపుల్స్ వార్ రాజకీయాల వైపు మరలి తన చివరి శ్వాస వరకు ప్రజలే ప్రాణంగా పోరాటమే ఊపిరి గా కాకి వలె వెయ్యేళ్ళ బతుకు కన్నా ప్రజల కొరకు పోరులోన ఒరిగినట్టి విలువ మిన్న అంటూ ఆర్ ఎస్ యు కు వరంగల్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికయి వరంగల్ నగరంలో గుండాలను చెండాడు. ఆడ పిల్లల వేధించే ఆకతాయిల ఆట కట్టించాడు. ఇలా వరంగల్ నగరంలో ఎన్నో కూడళ్లు ఆర్కే అడ్డాలుగా చెప్పుకునే వారు. తర్వాత కొంత కాలానికి అరెస్టు అయి రాజమండ్రి జైలుకు తరలించబడ్డాడు. జైలు నుంచి విడుదల అయి మొగిలిచెర్ల కు వచ్చి జీతగాళ్ళ సంఘం, రైతు కూలీల సంఘం పెట్టి వారి జీతాలు, కూలి రేట్ల పెంపు కై పోరాటం చేయించి అవి పెరిగేలా చేయించారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి ఆ సమస్యను పరిష్కరించేవాడు. ఎవరింట్లో కరెంట్ సమస్య వచ్చినా స్క్రూ డ్రైవర్ తో ప్రత్యక్షమయి కరెంట్ వచ్చేలా చేసి ప్రజల నాలుకలపై ఎప్పటికీ మెదిలేవాడు. బడికి పోకుండా జీతానికి వెళ్ళే జీతగాళ్ళను చేరదీసి వారికి రాత్రి విద్యను బోధించే వాడు. అదే విధంగా గ్రామంలో గ్రంథాలయాన్ని స్థాపించి ఎందరో విద్యార్థులకు గ్రంథాలయం గొప్ప తనం గురించి చెప్పి అందులో వర్గ రాజకీయాలకు సంబంధించిన పుస్తకాలు ఉండేలా చేసి ప్రజలను చైతన్యం చేసాడు. అంతేగాకుండా భార్య భర్తల పంచాయితీ కాని, గెట్టు పంచాయితీలు కానీ ఇద్దరికీ ఆమోద యోగ్యం అయ్యే విధంగా తీర్పు చెప్పేవాడు. ఇలాంటి క్రమంలో అప్పటి రివిజనిస్టు పార్టీ పోలీసులతో కుమ్మక్కయి ఆర్కే పైన దాడులు చేయించ ప్రయత్నించి నిర్బంధం పెంచారు.

దళంలో ఉన్న క్యాడర్ కు ధైర్యం నూరిపోయడంలో కాని, రాజకీయ ఆర్థిక శాస్త్రాన్ని గంటల కొద్దీ చెప్పి అరటి పండు తొక్క తీసినంత సులువు గా అర్థం చేయించే వాడు. తనకు ద్రోహం చేద్దామని వచ్చిన వారు కూడా తన మాటలు విని మంచిగా మారేవారు. అరెస్టు అయిన వ్యక్తి లో ఆత్మస్థయిర్యంనింపడం కోసం ఉత్తరాల ద్వారా సందేశాన్ని పంపేవాడు. కామ్రేడ్ వరవరరావు సార్ ఆర్కే అంతిమ యాత్రలో "నేను కళాశాల లో తనకు గురువు నయ్యాను, కానీ విప్లవోద్యమంలో నాకు గురువు ఆర్కే నే" అని చెప్పాడు. తను చెబితే కాదు తనను చూస్తూ కూడా ఎంతో విజ్ఞానాన్ని నేర్చుకోవచ్చు. "ఎంత గొప్ప చరిత నీదిరా, ఎంత వీర ఘనత నీదిరా, గతమంతా గురుతుకొస్తే గడ్డకట్టే నెత్తురంతా"....

అంతటి చరిత గల ఆర్కేను పార్టీ అవసరాల రీత్యా వరంగల్ నుండి నిజామాబాద్ పార్టీ నిర్మాణంలో భాగంగా బదిలీ చేయగా 2003 మార్చి 25 న ఆదిలాబాద్ జిల్లా ఖాసిపేట



మండలం లక్ష్మీపూర్ అడవుల్లో వీరోచిత పోరాటంలో ఎన్కౌంటర్ లో అమరుడయ్యాడు. తన అమరత్వం లో కూడా తాను అమరుడయునా పరవాలేదు కాని తన ఆయుధం మాత్రం శత్రువుకు దొరకనీయకుండా తన సహచరున్ని పిలిచి ఈ ఆయుధం మరో విప్లవకారునికి ఉపయోగ పడుతది అని అమరత్వం లో కూడా విప్లవం గురించి ఆలోచించిన విప్లవకారుడు కామ్రేడ్ ఆర్కే.

తన మరణ వార్త విన్న రాష్ట్ర నలుమూలల నుండి విప్లవ శ్రేణులను, సానుభూతి పరులను, ప్రభుత్వం పోలీసులు ఎన్ని ఆంక్షలు పెట్టినా, అడ్డంకులు సృష్టించినా వాటినన్నిటినీ లెక్క చేయకుండా కడసారి తమ విప్లవ నాయకున్ని చూడడానికి లక్షల మంది మొగిలిచెర్ల కు ఏ దారి నుండి పడితే ఆ దారి నుండి వచ్చి విప్లవ జోహార్లు అర్పించారు.

నీకు మరణం లేదు. నీ త్యాగం హిమ శిఖరాల కంటే ఉన్నతమైనది. ఆర్కే కు అరుణారుణ "జోహార్లు"....

మార్చి 25 న ఆర్కే 22వ వర్థంతి సందర్భంగా
మేడ ప్రవీణ్ కుమార్
సోషల్ సైంటిస్టు
9949106817

## రాజన్న ఆలయానికి 3 వీల్ చైర్స్ అందజేత






నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన 320జీ గవర్నర్ బృందం వారిని ఎన్నుకున్న క్లబ్ లకు కృతజ్ఞతలు తెలియచేసే మీటింగ్ వేములవాడలో మున్నూరు కాపు సత్రం లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముందుగా లయన్ సభ్యుల బృందం క్లబ్ అధ్యక్షులు కటకం శ్రీనివాస్ మైక్రో తీగల వేంకటేశ్వర రావు జెడ్ సి మారం కుమార్ జెడ్ సి ఎలక్ట్ లయన్ డా రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో రాజన్న దర్శనం చేసుకొని రాజన్న ఆలయంకు భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈఓ వినోద్ రెడ్డి కి 3 వీల్ చైర్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమ లో 320 జీ గవర్నర్ ఎన్వి రావు గవర్నర్ కోదండ రాములు వైస్ గవర్నర్ మోర బద్రేశం రెండవ వైస్ గవర్నర్ గుంటుక ప్రకాష్ మరియు రుద్రంగీ వేములవాడ రాజన్న సిరిసిల్ల క్లబ్ ల పిఎస్టి లు వేములవాడ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి సేవలో ఆర్అండ్ఆర్ కమిషనర్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని సోమవారం ఆర్ అండ్ ఆర్ కమిషనర్ ఐఏఎస్ టి.వినయ్ కృష్ణారెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనం తర్వాత అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట వేములవాడ ఎమ్మార్వో విజయ్ ప్రకాష్ రావు ప్రోటోకాల్ ఏఈఓ జి.అశోక్ కుమార్ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ శ్రీకాంతచారి ఆలయ ఇన్స్పెక్టర్ రాజేందర్ మరియు గొట్టం గిరి ఆలయ సిబ్బంది ఉన్నారు.

## త్రాగు నీటి సమస్య ఉంటే వెంటనే మానిటరింగ్ సెల్‌కు ఫోన్ చేసి సమస్య వివరించాలి: కలెక్టర్




కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

గ్రామీణ, పట్టణ ప్రాంతంలో త్రాగు నీటి సమస్య ఉంటే వెంటనే కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన త్రాగునీటి మానిటరింగ్ సెల్ కు ఫోన్ చేసి సమస్య వివరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి సమస్య తలెత్తినపుడు కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన మానిటరింగ్ సెల్ నెంబర్ 9908712421 కు కాల్ చేసి తెలియజేయవచ్చునని తెలిపారు. ఈ మానిటరింగ్ సెల్ ప్రతీ రోజు ఉదయం గం.10-30 నుండి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తుందని, అట్టి సెల్ ద్వారా త్రాగు నీటి సమస్యను పరిష్కరించుకోవచ్చుని తెలిపారు. సమస్యకు సంబంధించిన వివరాలును నమోదు చేసుకొని సంబంధిత పంచాయతీ, మిషన్ భగీరథ అధికారులకు,సిబ్బందికి తెలియపరచి సమస్యను పరిస్కరించబడుతుందని పేర్కొన్నారు. అట్టి సెల్‌ను కలెక్టర్ సోమవారం సాయంత్రం పరిశీలించి తగు ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్ లో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా సోమవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అధ్యక్షతన ముస్లిం సోదరుల కొరకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేసి రంజాన్ మాసం సందర్భంగా ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు ఖర్జూర పండ్లు తినిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు యంకె ముజీబోద్దిన్ కి ఖర్జూర పండు తినిపించడం జరిగింది ఆనంతరం కేటీఆర్ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు.ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మాజీ హెూంమంత్రి మహమూద్ అలి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ రాష్ట్ర వక్స్ బోర్డ్ చైర్మన్ సలీం మరియు ముస్లిం మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఒక ఆదివాసి కార్పొరేటర్ అయిన శ్రీమతి సుజాత ని అవమానం చేసే పద్ధతిలో మాట్లాడి సుజాతకు అవమానపరిచినందుకు ఎమ్మెల్యే సుధీర్ మాట్లాడి నందుకు వారి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి చైర్మన్ రాణా ప్రతాప్ రాథోడ్, నాయక్ లంబాడా హక్కుల పోరాట సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నునావత్ గణేష్ నాయక్ లు మీడియాతో మాట్లాడుతూ చట్టపరంగా , రాజ్యాంగబద్ధంగా, సుధీర్ రెడ్డి చేసిన తప్పులకు వ్యతిరేకంగా అన్ని రకాలుగా కొట్లాడుతామని సుజాత కుటుంబానికి అండగా నిలబడతామని తెలియజేశారు. ఒకవైపు రాజ్యాంగపరంగా కొట్లాడుతూనే రెండోవైపు సుధీర్ రెడ్డిని రాజకీయ సమాధి చేస్తామని స్పష్టం చేశారు. సుధీర్ రెడ్డి లాంటి వ్యక్తి రాజకీయాలకు పనికిరాడు. కుల అహంభావంతో, స్త్రీల పట్ల చులకన భావంతో, మగ దురహంకారంతో వ్యవహరిస్తున్నటువంటి వ్యక్తి చట్టసభల్లో ఉండడానికి అర్హుడు కాదని, వెంటనే అతన్ని చట్టసభలనుండి తొలగించాలని , సుధీర్ రెడ్డి కి ఏ మాత్రం నైతిక విలువలు ఉన్న వెంటనే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని, రాజ్యాంగ మీద ఆయన చేసిన ప్రమాణానికి ఆయన కట్టుబడి లేదని తెలియ జేశారు. ఎల్బీనగర్ ప్రజలు, రాష్ట్ర గిరిజనులు ఈ సంఘటన



పట్ల స్పందించి సుజాత కుటుంబానికి ఆదివాసీ గిరిజన బంజారా లంబాడా సంఘంలు సుజాత కుటుంబానికి పూర్తిగా అండగా ఉంటామని తెలియజేశారు గిరిజన బంజారా జాతి సుజాత కుటుంబానికి అన్నివేళలా అందుబాటులో ఉండి అండగా నిలబడతామని తెలియజేశారు.త్వరలోనే జాతీయ ఎస్టీ కమిషన్ కు ఢిల్లీకి వెళ్లి కలుస్తామని అన్ని రాజ్యాంగబద్ధ సంస్థల్లో సుధీర్ రెడ్డికి వ్యతిరేకంగా కంప్లీట్ చేసి న్యాయాన్ని పొందుతామని ఆదివాసీ లంబాడా బంజారా గిరిజన నాయ కులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ నాయక్, బద్రి నాయక్, లాలూ నాయక్, సతీష్ నాయక్, గిరిజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లలో బెట్టింగ్ చేయడం చట్టరీత్యా నేరం

- ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్స్ మానుకొండి .
- బెట్టింగ్స్ వేసి డబ్బులు నష్టపోయి జీవితాలను నాశనం చేసుకోవద్దు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

జిల్లా ఎస్పి శ్రీ యం. రాజేష్ చంద్ర ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లు దేశంలో తేదీ 22.3.2025 న మొదలు కాబడినవి. ఇవి సుమారు రెండు నెలల పాటు కొనసాగుతావి. ఇట్టి విషయములో చాలా మంది యువకులు మ్యాచ్ గెలుపు ఓటముల విషయములో పెద్దమొత్తములో బెట్టింగ్ చేసే అవకాశం ఉన్నది. ఇలా చేయడం వలన కోలుకోలేని విధంగా ఆర్థిక నష్టం జరిగి చివరకు ఆత్మహత్య లు చేసుకునే ప్రమాదం కలదు. ఈ మ్యాచులు ప్రారంభం అయ్యాయి కావున తల్లి తండ్రులు మీ పిల్లల ప్రవర్తనలో ఏదైనా మార్పులు ఉన్నాయా గమనించి వారితో తరచూ మాట్లాడగలరు. లేదంటే డబ్బులు, ప్రాణాలు పోయే అవకాశం ఉన్నది. మీ కష్టార్జితాన్ని, కన్న బిడ్డలను బెట్టింగ్ విషయములో కోల్పోవద్దు. సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాధించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ.. సైబర్ మోసగాళ్ళ చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ.. అప్పులు చేసి, చేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారని కావున అందరూ వీటి భారినా పడకుండా అప్రమత్తముగా ఉండాలని జిల్లా ఎస్పి అన్నారు. ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్ చేయడం చట్టరీత్యా నేరం. ఎవరైనా ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లకు బెట్టింగ్ కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయి. ఎవరైనా ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లకు బెట్టింగ్ కు పాల్పడితే పోలీస్ వారికీ సమాచారం ఇవ్వగలరు మీ వివరములు గోప్యముగా ఉ ంచబడుతాయి.

## అక్రమ కేసులకు భయపడేది లేదు: పావని గౌడ్



**వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో పావనికి మద్దతుగా బిఆర్ఎస్ నాయకులు**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

మల్కపేట రిజర్వాయర్ నుండి నెలలో ఎల్లారెడ్డిపేట మండలం దేవుని గుట్టతండా గ్రామానికి కొబ్బరికాయ కుంకుమ పసుపు చల్లి కాలువ ద్వారా నీళ్లు ఒకరోజు వదిలినందుకు ఆశతో రైతులు మోటార్లు కొనుక్కొని మరుసటి రోజు నుండి నీళ్లు రాక పంటలు ఎండిపోతున్నాయని రైతుల ఇబ్బందుల మీద కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని ప్రశ్నిస్తే వేములవాడ పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ నాయకులు అక్రమంగా కేసు పెట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకుల వారు చేసిన ఫిర్యాదులో ఈ కాలువ వేములవాడ నియోజక వర్గంకి చెందినది కాదని ఫిర్యాదు చేయడం విడ్డూరమని పావని గౌడ్ అన్నారు. ప్రభుత్వ విప్ అయిన ఆది శ్రీనివాస్ ని జిల్లాకి బాధ్యత గల నాయకుడిగా గుర్తించలేకపోవడం కాంగ్రెస్ నాయకుల అవివేకానికి నిదర్శనం అని అయినా నేను అడిగినట్టు రైతులకు నీళ్లు ఇవ్వాల్సింది పోయి రైతుల గురించి ప్రశ్నించిన నా మీద అక్రమ కేసు పెట్టడం ఏంటని ఎద్దేవా చేశారు

పట్టించు,కొట్టించు,విడిపించు భయపెట్టేలా కేసులు పెట్టించడం ఈ ప్రాంతంలో పరిపాటిగా ఉందని వింటున్నానని పావనీ గౌడ్ అన్నారు ఇలాంటి అక్రమ కేసులకు భయపడేది లేదని ప్రతిరోజు తెలంగాణ ప్రజల పక్షాన తెలంగాణ రైతుల పక్షాన వారి గొంతుకై నిలిచి ప్రశ్నిస్తూనే ఉంటాను అని స్పష్టం చేశారు మరి కేసు విషయమై మా పార్టి లీగల్ టీం అడ్వకేట్లు లలితా రెడ్డి జూకంటి అమృత్ రావు చే పోలీస్ స్టేషన్ లో బిఎన్ఎస్ఎస్ సెక్షన్ (3) క్లాజ్ ద్వారా నోటీస్ అందుకున్నానని పావనీ గౌడ్ తెలిపారు నాకు మద్దతుగా వచ్చిన బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు సోషల్ మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిమ్మశెట్టి విజయ్ కందుల క్రాంతి కుమార్ గోస్కుల రవి మారం కుమార్ జోగిని శంకర్ ఆరెపల్లి నరేష్ పసుల ఆంజీ పోతు అనీల్ ఉమర్ గోపు మధు పర్వేజ్ రాకేష్ సుంకపాక రాజు రఫి సాయికృష్ణ సంతోష్ షాహిద్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## వేములవాడలో ఆశా కార్యకర్తలను ముందస్తు అరెస్టు

**ఆశా వర్కర్ల అరెస్టులను బిఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం.**

**సిఐటియు మరియు సిపిఐ పార్టీ ద్వారా మద్దతు తెలిపారు గుర్రం అశోక్ సిపిఐ కడారి రాములు**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఆశా వర్కర్లను అరెస్టు చేసిన వారిని తక్షణం విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేయడమే వారు చేసిన నేరమా బలవంతంగా వాహనాల్లో ఎక్కించి పోలీసు స్టేషన్లకు తరలించడం దుర్మార్గం ఆశా సోదరీమణుల పట్ల ఈ ప్రభుత్వానికి ఎందుకింత నిర్బంధం ఎందుకింత నిరంకుశత్వం?ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు దక్కుతున్న గౌరవం ఇదేనా? హామీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన





కాంగ్రెస్ పార్టీ మోసాన్ని 15 నెలల్లోనే అన్ని వర్గాల ప్రజలు గుర్తించారు. కాంగ్రెస్ చేసిన నయ వంచన పై ఎక్కడిక్కడ నిలదీస్తున్నారు నిలదీత నుంచి తప్పించు కునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బందాన్ని ప్రయోగిస్తూ తప్పించు కుంటున్నది గొంతెత్తిన వారిని అక్రమంగా అరెస్టులు చేస్తూ అప్రజాస్వామిక పాలన కొనసాగిస్తున్నది అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచింది ఇంకా ఎన్నాళ్లూ హామీలు అమలు చేయకుండా సాకులు చెబుతారు ఎన్నికల హామీ ప్రకారం ఆశా వర్కర్ల వేతనాలను వెంటనే పెంచాలని డిమాండ్ చేస్తున్నాం. ఇచ్చిన హామీ నెరవేర్చే దాకా ఆశా వర్కర్ల పోరాటానికి బిఆర్ఎస్ అండగా ఉంటుందని స్పష్టం చేస్తున్నాం ఈ కార్యక్రమంలో సిఐటియు వేములవాడ అధ్యక్షులు గుర్రం అశోక్ సిపిఐ ప్రతినిధి కడారి రాములు బిఆర్ఎస్ నాయకులు రామతీర్థం రాజు మాజీ కౌన్సిలర్లు నిమశెట్టి విజయ్ మారం కుమార్ గోలి మహేష్ సిరిగిరి రామచంద్రం నరాల శేఖర్ జోగిని శంకర్ కుమ్మరి శ్రీనివాస్ పర్వేజ్ రాంబాబు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాతర గ్రౌండ్ అంగన్వాడి సెంటర్ అన్నప్రాసన కార్యక్రమం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని జాతర గ్రౌండ్ అంగన్వాడి కేంద్రంలో చిన్న పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్ సరస్వతి నిర్వహించారు అంగన్వాడి కేంద్రంలో 0-5 సంవత్సరాల పిల్లలకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్‌లో అన్నప్రాసన అక్షరాభ్యాసం నిర్వహిస్తామని సరస్వతి తెలిపారు పిల్లలకు గర్భిణీ స్త్రీలకు బాలాంతలకు పోషకాహారం కలిగిన ఆహారం అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సరస్వతి ఆయా పిల్లలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రహారం అంజన్న ఆలయ నూతన ఈవోగా నాగారపు శ్రీనివాస్ యాదవ్





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం శ్రీ హనుమాన్ దేవాలయం అగ్రహారం ఆలయ నూతన కార్యనిర్వహణ అధికారిగా తేది24 మార్చి సోమవారం రోజున నాగారపు శ్రీనివాస్ యాదవ్ బాధ్యతలు స్వీకరించారు ఇచ్చట ఆలయ పూజారులు ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వనదుర్గ పెద్దమ్మ తల్లి 18వ వార్షికోత్సవ కళ్యాణ మహెూత్సవం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

బిక్నూర్ మండల కేంద్రంలోని జంగంపల్లి గ్రామంలో ఘనంగా శ్రీ వనదుర్గ పెద్దమ్మ తల్లి 18వ వార్షికోత్సవ కళ్యాణ మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామదేవతలకు బోనాలు, శ్రీ వన దుర్గ పెద్దమ్మ తల్లికి బోనాల కార్యక్రమం నిర్వ హించి ఘనంగా పండుగ వాతావరణాన్ని జరుపుకుంటున్నారు అదేవిధంగా శ్రీ వన దుర్గ పెద్దమ్మ పెదరాజుల కల్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం కార్యక్రమం వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా ముదిరాజ్ సదర్ సంఘం సభ్యులు తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ వనదుర్గ పెద్దమ్మ తల్లి కృప కు పాత్రులు కాగలరని ముదిరాజ్ సదర సంఘం సభ్యులు తెలిపారు.

## గ్రామ అధ్యక్షుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని అంబారిపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సిరికొండ శంకర్ తండ్రి ఆదివారం స్వర్గస్తులైనందున సోమవారం కామారెడ్డి మాజీ శాసనసభ్యులు, మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అంబారిపేట గ్రామంలోని శంకర్ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట గ్రామ మాజీ సర్పంచ్ సలీం, పిఎసిఎస్ వైస్ ఛైర్మెన్ శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాజేందర్, దోమకొండ మండల యూత్ అధ్యక్షులు పాలకుర్తి శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి బొమ్మెర శ్రీనివాస్, దోమకొండ పట్టణ అధ్యక్షులు బోరెడ్డి కిషన్ రెడ్డి, నాయకులు కానుగంటి నాగరాజు, రవి తదితరులు ఉన్నారు.

## ఆపత్కాలంలో ఆపద్బాంధవుడు మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గాదె కాశిరాం గడ్డి మందు తాగిన విషయమై చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని సదరు బాధితుడిని పరామర్శించి, ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడడం జరిగింది .ఆసుపత్రి సిబ్బంది సూచనల మేరకు మెరుగైన వైద్యం కొరకు ఎల్లారెడ్డి పేట ఆసుపత్రికి తీసుకెళ్లాలని చెప్పడం జరిగింది .వెంటనే సదరు బాధితున్ని దగ్గరుండి అంబులెన్స్ లో ఎల్లారెడ్డి పేట ఆసుపత్రికి పంపించడం జరిగింది .ఆయనతోపాటు బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మి బాలయ్య, మాజీ వార్డు మెంబర్ నెల్లి సాయిలు, గాదె వెంకట్, బాధిని దుర్గయ్య తదితరులుఉన్నారు.

## నష్టపోయిన రైతుకు వెంటనే ఎకరాన 25 వేల రూపాయలు చెల్లించి రైతులని ఆదుకోవాలని విజ్ఞప్తి

**చిలుక పెంటయ్య అధ్యక్షుడి ఆధ్వర్యంలో కలెక్టర్ కి ప్రజావాణిలో దరఖాస్తు**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

చందుర్తి మండల కేంద్రంలో పలు గ్రామాలలో రెండు రోజుల నుండి వడగళ్ల వానతో రాళ్లతో ప్రకృతి కన్నెర్ల చేసి రైతులను నిండు ముంచిన ఈ ప్రకృతి.చందుర్తి మండల రైతు సంక్షేమ సంఘం మండల కార్యవర్గం చిలుక పెంటయ్య అధ్యక్షుడి ఆధ్వర్యంలో కలెక్టర్ కి ప్రజావాణిలో దరఖాస్తు ఇవ్వడం జరిగింది వెంటనే ప్రభుత్వం సరోహించి నష్టపోయిన రైతుకు వెంటనే ఎకరాన 25 వేల రూపాయలు చెల్లించి రైతులని ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ప్రభుత్వ ఒకవేళ అశ్రద్ధ చేసి రైతులను పట్టించుకోకుంటే వెంటనే మండల రైతులందరూ సమావేశమై ప్రభుత్వ కార్యాలయం ముట్టనిస్తాం రాస్తారోకో నిర్వహిస్తాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతు సంక్షేమ సంఘం మండల శాఖ ఉపాధ్యక్షులు పరికల బాపురావు చందుర్తి మండల రైతు సంఘం అధ్యక్షులు మర్రి రాజు మూడో పెల్లి మాజీ సర్పంచ్ అంజిబాబు మండల కార్యవర్గ సభ్యులు రేషన్ రామస్వామి. మండల కార్యవర్గ సభ్యులు నలమస్ రవీందర్ రెడ్డి. రైతు నాయకులు. గసికంటి పరశురాం రాగుల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో దివ్యాంగుల సిబ్బంది కొరకు కలెక్టర్‌కి పత్రం



శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం యందు దివ్యాంగుల సెక్షన్ ఆఫీస్ లో దివ్యాంగుల పై పనిచేయుటకు తగిన సిబ్బంది లేక పోవడం వలన దివ్యాంగులు అనేక సమస్యలపై ఇబ్బందులు పడుతున్నారని పనుల కోసం అంత దూరం వెళ్లినప్పటికీ సిబ్బంది లేకపోవడంతో ఎలాంటి సమాచారం ఇచ్చే వాళ్ళు లేక దివ్యాంగులకు సంబంధించి ఎలాంటి పనులు జరగడంలేదని దివ్యాంగులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా తగిన సిబ్బందిని ఏర్పాటుచేసి దివ్యాంగుల సమస్యలు తీరేలా చూడాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కీ వినతి పత్రం ఇచ్చిన మేకల అశోక్ కుమార్ ముదిరాజ్ తెలంగాణ దివ్యాంగుల సమైక్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జాయింట్ సెక్రెటరీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేర్లింగంపల్లి జోన్వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. జోనల్ కార్యాలయం తోపాటు షేర్లింగంపల్లి ,చందానగర్ ,యూసుఫ్గూడా ,పటాన్చెరువు సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 25 వినతులు అధికారులకు అందాయి .ఇందులో జోనల్ కార్యాలయంలో 15, శేర్లింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 4, యూసఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో 2 ,చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 4 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు. ఆయా జోనల్ విభాగాల అధికారులు కూడ ప్రజావాణిలో పాల్గొనారు.

## జనసేన తరపున చందానగర్ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం



శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

శేరిలింగంపల్లి ప్రోగ్రాంలో భాగంగా 22వ రోజు చందానగర్ డివిజన్‌లోని శుభోదయం కాలనీని జనసేన నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా, చందానగర్ డివిజన్‌లోని శుభోదయం కాలనీలో పార్క్ అన్యాక్రాంతమవుతున్న పరిస్థితిని పరిశీలించారు.

**పార్క్ సమస్యలు:**

1. పార్క్ గోడ కూలగొట్టి ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా కబ్జా చేయడం.
2. పార్క్ మొత్తం ప్రైవేట్ వ్యక్తుల కన్స్ట్రక్షన్ మెటీరియల్‌తో నిండిపోవడం.
3. పార్కును ఉపయోగించకుండా నిరోధించి, నెమ్మదిగా ప్రైవేట్ ఆక్రమణకు గురి చేయడం.
4. పార్కులో మందుబాటిళ్లు, చెత్తాచెదారితో అసహ్యకరంగా మారిపోవడం.

ఈ పరిస్థితిని బట్టి పార్క్ ప్రజలకు వినియోగం లేకుండా పూర్తిగా నిరుపయోగంగా మారింది. ఈ విషయంలో చందానగర్ డిప్యూటీ కమిషనర్‌ను కలిసి, సమస్య పరిష్కారం కోసం వినతిపత్రాన్ని అందజేశారు.

**జనసేన పార్టీ డిమాండ్లు:**

అక్రమంగా నిర్మించిన కట్టడాలను తక్షణమే తొలగించాలి.
పార్క్‌ను శుభ్రం చేసి, చెత్తాచెదారిని తొలగించాలి.
జి హెచ్ ఎంసి భారీ గోడను కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.
ప్రైవేట్ వ్యక్తులు కట్టిన ఇల్లీగల్ కన్స్ట్రక్షన్‌ను తొలగించాలి.
పార్కును తిరిగి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తేవాలి.

ఈ సమస్యను హైదరాబాద్ కమిషనర్ రంగనాథ్ సార్ దృష్టికి తీసుకెళ్లాలని జనసేన పార్టీ అభ్యర్థిస్తోంది. శేరిలింగంపల్లి పార్కులను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తోంది.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శేర్లింగంపల్లి నాయకులు వులిసి శ్రీనివాసరావు శేషవరపు నిరంజన్ కుమార్ చవిడిశెట్టి శ్రీనివాసరావు ప్రదీప్ సరోజ్ వెన్నెల సాయి కృష్ణారావు వేముల వీరభద్ర మరియు జనసైనికులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## వన్ నేషన్ వన్ ఎలక్షన్



శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

హఫీజ్ పేట్ డివిజన్ , హుడా కాలనీ పార్కులో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో , వన్ నేషన్ - వన్ ఎలెక్షన్ డివిజన్ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ రమణయ్య అధ్యక్షతన ,ఏర్పాటు చేసిన వన్ నేషన్-వన్ ఎలక్షన్ అవగాహన కార్యక్రమంలో స్థానిక ప్రజలకు ఈ విషయంపై అవగాహన కల్పించడం జరిగింది, ముఖ్య అతిథిగా, హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ పాల్గొన్నారు, ఈ యొక్క వన్ నేషన్-వన్ ఎలక్షన్ గురించి ప్రజల నుండి మంచి స్పందన లభించడంతో పాటు, వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వన్ నేషన్ - వన్ ఎలక్షన్ గురించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ , రాంచెందర్ , వెంకటేశ్వర్లు ,రామ్ రెడ్డి , బలరాజ్ , రామ్ మోహన్ , వినయ్ , రాము ,కిష్టయ్య ,నవీన్ , పంతులు తదితరులు పాల్గొన్నారు.

## హిందువులను టార్గెట్ చేస్తే ఊరుకునేది లేదు

**బిజెపి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్**





ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

ముస్లిం అమ్మాయి జాబ్ విషయం లో సహాయం చేయమని కోరగా ఆ విషయంలో మాట్లాడినందుకు హిందూ యువకుడ్ని చితకబాదిన ముస్లిం గూండాలు వివరాల్లోకి వెళితే హన్మకొండ జిల్లాలో జాబ్ విషయంలో హిందూ యువకుడు ముస్లిం అమ్మాయితో మాట్లాడినందుకు ఆ యువకుడ్ని కిడ్నాప్ చేసి అలంకార్ జాన్ పీరీలు లేబర్ కాలనీ గ్రీన్ బావర్చి వెనుకల అతి పురాతన భవనం లోనికి తీసుకువెళ్లి 30 మంది కలిసి ఒక హిందూ యువకుడిని ప్యాంటు చొక్కా విప్పదీసి కర్రలతో ఇనుప పైపుతో బెల్టుతో అతి కిరాతకంగా థర్డ్ డిగ్రీ ప్రయోగించినారు మళ్లీ ఎవరైనా ముస్లిం అమ్మాయిలతో మాట్లాడితే చంపేస్తామని ఒక 30 మంది ముస్లిం గుండాలు హిందూ యువకులను టార్గెట్ చేసి భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా కిరాతకంగా కొడుతున్నారు ఈ ముస్లిం గుండాలపై పోలీస్ శాఖ తక్షణమే చర్య తీసుకోవాలని హిందువులను టార్గెట్ చేస్తే ఊరుకునేది లేదని లేనియెడల విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ పోలీస్ కమిషనర్ ఆఫీస్ ముందు నిరసనలకు వెనుకడబోమని తెలియజేస్తున్నాం.

## మాజీ సర్పంచ్ దివంగత పుట్టి నర్సింలు ముదిరాజ్ వర్ధంతి వేడుకలు

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో మార్చి:




మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో మొట్ట మొదటి సారిగా రామాయంపేట పట్టణంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాధ్యతలు చేపట్టిన పుట్టి నర్సింలు 1972 లో బాధ్యతలు స్వీకరించారు. అలాగే వరుసగా ఆయన రామాయంపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గెలిచి ప్రజల సన్నిధిలో ఎనలేని సేవలు చేసిన ప్రఖ్యాతిగాంచి సేవలందించుకొని అధిక సంఖ్యలో ప్రజల సన్నిధిలో అప్పటి రోజులలో కొనసాగిన పుట్టి నర్సింలు కు అహర్నిశ లు,తెలిపారు.ఈ సందర్భంగా తన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ 11వ వర్ధంతి సందర్భంగా తేదీ 24-3-2025 సోమవారం రోజు ఆయన చేసిన పేదరికానికి నిలబడి ప్రజాసే వలో ఎల్లవేళలా అందు బాటులో ఉండి అప్పటి నిరు పేద కుటుంబాలకు ఆదుకున్న ఏకైక రాజకీయ పాలనల్లో ఏ ఒక్కరికి ఇబ్బంది కలగ కుండా తను వెంటాడి పోరా డిన సేవలు చేసినటు వంటి సేవలు మర్చిపోలేమని రామా యంపేట పట్టణానికి చెందిన తన కుటుంబీకులు, పరిసర ప్రాంతాల ప్రజలు పుట్టి నర్సింలుకు ఘనంగా 11వ వర్ధంతి నివాళులర్పించారు.

## మతోన్మాద శక్తుల నుండి దేశాన్ని కాపాడాలి







**ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, పిసిసి కో ఆర్డినేటర్ లు నాయుడు సత్యనారాయణ, ముత్తినేని వీరయ్య**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ జిల్లా అవగాహన సదస్సు**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

దేశ స్వతంత్ర పోరాటం నడిపించిన జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం , మతోన్మాద శక్తుల నుండి భారత దేశాన్ని కాపాడుకోవడానికి, భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అంకితం కావాలని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, పిసిసి కో ఆర్డినేటర్ లు నాయుడు సత్యనారాయణ, ముత్తినేని వీరయ్య లు అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు సోమవారం నాడు జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ జిల్లా సన్నహాక సదస్సులో వారు ముఖ్య అతిధిలుగా పాల్గొని పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి , ఆర్ ఎస్ ఎస్ లు తమ మతోన్మాద ఎజెండాను అమలు చేయడానికి హిందుత్వ భావజాలం, మనువాద సిద్దాంతాన్ని ప్రజలపై రుద్దడానికి తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. బిజెపి , ఆర్ ఎస్ ఎస్ లు మైనారిటీ లు, దళితులు, ఆదివాసిలపై దాడులకు పాల్పడుతూ దేశంలో భయానక వాతావరణం స్రష్టిస్తున్నాయని అన్నారు. భారతదేశంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యంగ పరిరక్షణ కోసం, శాంతి, అహింసా సిద్ధాంతం వ్యాప్తి చేస్తూ ఎఐసిసి నాయకులు, భావి భారత ప్రధానమంత్రి రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 4000 కిలోమీటర్ల భారత జోడో పాదయాత్ర నిర్వహించారని వారు అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో మైనారిటీ ల దుకాణాలను బుల్ డోజర్లతో కూల్చి వేస్తున్నారని వారు అన్నారు. ఏప్రిల్ నెల రెండవ తేది నుండి జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర లు చేసి మహాత్మా గాంధీ,అంబేద్కర్ ల ఆలోచనా విధానం, సెక్యులరిజం, భావజాలాన్ని ప్రజలకు వివరించాలని, మనువాద సిద్ధాంతం పై పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, కరిముల్లా బేగ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు అనురాద కిషన్ రావు, వేములకొండ పద్మ, దివ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ధరావత్ వీరన్న నాయక్, పచ్చిపాల వెంకన్న, ఆలేటి మాణిక్యం , బ్లాక్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సేవారంగంలో తెలుగు వెలుగు ఉగాది పురస్కార అవార్డ్ గ్రహీత పిన్నింటి హన్మాండ్లు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం పిన్నింటి హన్మాండ్లు అధ్యక్షులు వేములవాడ రాజన్న సిరిసిల్ల జిల్లా కి సేవారంగం లో తెలుగు వెలుగు ఉగాది పురస్కారాలు 2025 సన్మానం చేసి అవార్డు ఇవ్వడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం హుస్నాబాద్ లో ఆదివారం రోజున తెలుగు వెలుగు ఉగాది అవార్డు సేవా రంగంలో అందుకో వడం జరిగింది అని హనుమాన్లు తెరుపారు తన అవార్డుకు తన సేవలను గుర్తించి ఇట్టి అవార్డు ఇచ్చిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఫైర్ సేఫ్టీ అవగాహన సదస్సు







కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఫైర్ సేఫ్టీ అవగాహన సదస్సు కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో సోమవారం ఫైర్ సేఫ్టీ పైన అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కామారెడ్డి జిల్లా డీఎఫ్ఓ సుధాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు అగ్ని ప్రమాద అగ్నిప్రమాదం పైన నివారణ మరియు జాగ్రత్తలపై పలు సూచనలు చేయడం జరిగింది. ముఖ్యంగా వంటగదిలో సిలిండర్ ని ఉపయోగిస్తున్న సమయంలో సమయంలో ఏదైనా కారణం చేత అగ్ని ప్రమాదం జరిగినట్టయితే వంటింట్లో ఉన్నటువంటి బేకింగ్ సోడాను ఉపయోగించి సిలిండర్ నుంచి వచ్చేటువంటి మంటలను మరియు వాటి ప్రమాదం నుంచి ప్రాణాలను రక్షించుకోవడానికి కొరకు పలు సూచనలను చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల సీఈవో డాక్టర్ జైపాల్ రెడ్డి గారు , దత్తాత్రి, నవీన్ కుమార్, గోవర్ధన్ రెడ్డి, మరియు ఫైర్ సేఫ్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పించండి: కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



హయత్ నగర్ నీలగిరి వార్త :

హయత్ నగర్ డివిజన్లోని పలు కాలనీలో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ సదుపాయం మరియు మంచి నీటి పైప్ లైన్ సదుపాయాలు లేకపోవడం తో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి సోమవారం జలమండలి కార్యాలయంలో జనరల్ మేనేజర్ శ్రీనివాస్‌ని కలిసి భూగర్భ డ్రైనేజ్ మరియు మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం కోసం వినతిపత్రంఇవ్వడం జరిగింది.

## కొత్త సీసీ రోడ్డుకి బిజెపి మండల అధ్యక్షుడు శ్రీకారం



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామంలో ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ స్పెషల్ గ్రాండ్స్ నిధుల నుండి కొత్త సీసీ రోడ్డు నిర్మాణానికి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ కొబ్బరికాయ కొట్టి ఈ పనులకు శ్రీకారం చుట్టారు ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ మరియు జిల్లా అధ్యక్షులకు ధన్యవాదాలు తెలుపుతూ మండలంలోని పలు గ్రామాల్లో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ స్పెషల్ గ్రాండ్స్ నుండి సీసీ రోడ్లు నిర్మించడం జరిగిందని ప్రతి గ్రామంలోని వీదుల్లో సీసీ రోడ్లు నిర్మించడం కోసం ఇంకా కొన్ని నిధులు కుడా సమకూరుస్తామని సైడ్ డ్రైనేజీలు కూడా నిర్మిస్తామని మండల అధ్యక్షుడు తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామవాసులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లి ఇంట్లో చోరీ

నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:

నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సోమవారం తెల్లవారుజామున ఒక ఇంట్లో చోరీ జరిగిన ఘటన తీవ్ర కలకలం రేపింది. స్థానిక వాసవి బజార్లో విశ్రాంతి గ్రంథాలయాధికారి గుర్రం వాసుదేవ్ లక్ష్మీకాంతమ్మ దంపతులు నివాసం ఉండేవారు. వీరికి ఇరువురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుమార్తె మరియు పెద్ద కుమారుడు కుటుంబ కలహాలతో తల్లిదండ్రుల వద్దనే ఉంటున్నారు. మూడేళ్ల క్రితం వాసుదేవ్ మృతి చెందడంతో వాసవి బజార్లో గల నివాసాన్ని వదిలి హైదరాబాద్ రోడ్డు నందు వేరేచోట నివాసం ఉంటున్నారు. చిన్న కుమారుడు ప్రభుత్వ అధ్యాపకునిగా పనిచేస్తున్నారు. తల్లి కుమారులకు తెలియకుండా వాసవిబజార్ నందు గల ఇంటిలో సుమారు 45 తులాల బంగారం, కొంత వెండి, 13 లక్షల రూపాయల నగదు బీరువా మరియు కొన్ని సెల్ఫ్ లో అక్కడక్కడ దాచి పెట్టింది. ఇదిలా ఉండగా సోమవారం ఉదయం చిన్న కుమారుడు మహేష్ పాత ఇంటికి వచ్చి చూడగా తాళం పగలగొట్టి ఉంది. ఇది గమనించిన మహేష్ వెంటనే తల్లి లక్ష్మీకాంతమ్మ, సోదరుడు శేఖర్‌కు సమాచారం ఇవ్వగా వారు సంఘటన స్థలానికి వచ్చి ఇంట్లో సరిగ్గా చూడకుండానే తమ ఇంట్లో దొంగలు పడి భారీగా బంగారం, నగదు ఎత్తుకెళ్లారని పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అడిషనల్ ఎస్పి మౌనిక రంగంలోకి దిగి ఘటన స్థలాన్ని పరిశీలించడంతో పాటు పోలీసు జాగిరాలను రప్పించి పూర్తిగా ఇంటి పరిసర ప్రాంతాల్ని వెతికారు. ఈ క్రమంలో ఇంట్లో అక్కడక్కడ ఉన్న కొంత బంగారం దాదాపుగా 35 తులాలు, ఐదు కేజీల వెండి, 8 లక్షల నగదు పోలీసులు గుర్తించారు. వాటిని స్థానిక పోలీసులు స్వాధీనం చేసుకొని విచారణ అనంతరం చట్ట ప్రకారం బాధిత కుటుంబాలకు అందిస్తామని ఎస్సై రామ్మూర్తి తెలిపారు. లక్ష్మీకాంతమ్మ ఫిర్యాదు మేరకు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రామ్మూర్తి తెలిపారు. ఈ సంఘటనలో లక్ష్మీకాంతమ్మ ఇంకా ఐదు తులాల బంగారం, ఐదు లక్షల నగదు పోయిందని పోలీసులకు చెప్పారు. ఈ ఘటనపై పోలీసులు ఉదయం నుండి సాయంత్రం వరకు తీవ్రంగా ఇంటిని సోదా చేశారు. ఈ విషయాన్ని చిన్న కుమారుడు మహేష్ న్యూస్ టుడే కు తెలిపారు.

# సీపీని మర్యాదపూర్వకంగా కలసిన ప్రాసిక్యూషన్ డిప్యూటీ డైరెక్టర్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ గా భాద్యతలు చేపట్టిన సన్ ప్రీత్ సింగ్ ను పబ్లిక్ ప్రాసిక్యూషన్ డిప్యూటీ డైరెక్టర్ సంతోషినితో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ నేరానికి పాల్పడిన నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేసి బాధితులకు న్యాయం అందించాలని తెలిపారు. సిపిని కలసిన వారిలో అసిస్టెంట్ డిప్యూటీ డైరెక్టర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మురళీధర్ రావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు రవి కిరణ్, బృంద, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పావని,దుర్గ బాయి వున్నారు.

# పదో తరగతి పరీక్షల్లో ఇంత ఘోరంగా కాపీ కొడుతున్నారా...

### పదవ తరగతి పరీక్ష కేంద్రంలో మాస్ కాఫీ...





కారేపల్లి మండల పరిధిలో %గ్రామా% కోమట్లగూడంలో పదవ తరగతి పరీక్ష కేంద్రంలో మాస్ కాఫీ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న సంగతి తెలిసిందే పదోతరగతి పరీక్షలలో కాపీ కొట్టేందుకు కుదరటం లేదని ఏకంగా ఒక్కొక్క ఇన్విజిలేటర్లకు 5 వేలు నుంచి వేలు డబ్బులు ఇచ్చినట్టు చామాచారం తెలుసుతుంది రేలాకాయలపల్లి ఉసిరికాయలపల్లి గాంధీనగర్ ఏపీ ఆర్ ఆశ్రమ పాఠశాలకు సంబంధించిన వర్కర్లును బయటకు టీ కాఫీ లకు పంపించి వాలా దొర తీసుకోసుతున్నారు సంబంధించిన 8వ 9 వ తరగతి చదువుతున్నా విద్యా ర్థులను కూడా చీటీలు అందించే పనిలో పెట్టారని సమాచారం తెలుసుతుంది పరీక్షలు అయిన తర్వాత పరీక్ష నిర్వహిస్తున్న గదిలో చీటీలను వెంటనే మంటలో కాల్చేస్తున్నట్టు తెలుస్తుంది.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో మార్చి 24

మాజీ మంత్రివర్యులు శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ గారు వన్ టౌన్ లో 37 డివిజన్ బికె బజార్ యూత్ సోహేల్ ఆధ్వర్యంలో రంజాన్ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్ధన చేశారు. రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని ముస్లిం మైనారిటీ సోదరులందరు ఎంతో నిష్టతో ఈ రంజాన్ మాసం ఉపవాస దీక్షలు చేస్తారని అన్నారు.



# 2025-27 కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవము

### 2025-27 కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవము



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణాలో బియ్యం పరిశ్రమను ప్రభుత్వం ఆదుకోవాలి. తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంపా నాగేందర్. తెలంగాణ రాష్ట్రంలో( రైస్ ఇండస్ట్రీ) బియ్యం పరిశ్రమ తీవ్ర సంక్షోభం ఉందని, ఈ పరిశ్రమ ను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వం పై ఉందని తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంపా నాగేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డీ మోహన్ రెడ్డీ అన్నారు. వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 2025-27 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవము కార్యక్రమం హంటర్ రోడ్ లోని శ్రీ కన్వెన్షన్ ( అన్నపూర్ణేశ్వరి గార్డెన్)లో సోమవారం జరిగింది. ఈ సందర్బంగా ముఖ్య అతిధులుగా హాజరైన రాష్ట్ర కమిటీ నాయకులు మొదటగా నూతన కమిటీ చే ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు గంపా నాగేందర్ ప్రధాన కార్యదర్శి వి మోహన్ రెడ్డీ మాట్లాడుతూ మిల్లర్స్ సమస్యలు అనేకం ఉన్నాయని, దీనికి తోడు పరిశ్రమలు ఆర్థిక నష్టాల్లో కూరుకుపోయాయని అన్నారు. గన్నీ సంచులు, ట్రాన్స్పోర్ట్ సమస్యల వల్ల కూడా తీవ్రంగా నష్టపోతున్నామని అన్నారు. రాష్ట్రం లో 3670 మిల్లులు ఉన్నాయని, ఇందులో సగం మిల్లులు ప్రస్తుతం నడవడం లేదని ఇందుకు ప్రభుత్వం అపరాధ రుసుమును రద్దు చేయాలని అన్నారు. 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వం తీసుకుంటుందని, అట్టి దాన్యం తాము నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా బియ్యం ప్రభుత్వానికి అందజేస్తున్నామని తెలిపారు. బియ్యం తరుగుదల తో కూడా తాము నష్టపోతున్నామని అన్నారు. ఈ ఉగాది నుండి ప్రభుత్వం పేద ప్రజల కోసం సన్న బియ్యం ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందించిందని ఇందుకు తమ వంతుగా ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తామన్నారు. జిల్లా అధ్యక్షులు గోనెల రవీందర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో రైస్ మిల్లర్స్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల కేపాసిటి గల గోదాములు ఉన్నాయని మరిన్ని గోదాములు నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. తాను మిల్లర్స్ అసోసియేషన్ లోగతంలో అనేకపదవులు నిర్వహించానని,రాబోయే రోజుల్లో మిల్లర్స్ సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తానని అన్నారు. తనను జిల్లా అధ్యక్షులు గా ఎన్నుకున్న ప్రతి ఒక సభ్యుడికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కోశాధికారి టి చంద్రపాల్, ఉపాధ్యక్షులు తోట సంపత్ కుమార్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బి రవీందర్ రెడ్డీ,రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్ది వెంకట్ నారాయణ గౌడ్, దేవునూరి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బూరెల సత్యనారాయణ, జిల్లా కోశాధికారి ఇరుకు కోటేశ్వర్ రావు, కమిటీ సభ్యులు,మిల్లర్స్,వివిధ వ్యాపారస్తులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి: కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అధనవు కలెక్టర్ సంధ్యారాణి డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవోలు వరంగల్ సత్యపల్ రెడ్డి,నర్సంపేట ఉమరాణి లతో కలసి జిల్లా వ్యాప్తంగా ప్రజల నుండి పలు సమస్యలపై మొత్తం 85 దరఖాస్తులు రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నేటి ప్రజా వాణిలో అధిక మొత్తం లో రెవెన్యూ శాఖ ,కలెక్టరేట్ కి సంబందించిన దరఖాస్తులు వచ్చాయి అవి రెవెన్యూ శాఖకు 20 కలెక్టరేట్ పరిపాలన విభాగం కి 14 రాగా మిగతా వి వివిధ శాఖలకు సంబంధించిన పలు సమస్యల పై దరఖాస్తులు స్వికరించడమైనది. సీఎం ప్రజావాణిలో స్వీకరించి సంబంధిత



శాఖల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మండల ప్రత్యేక అధికారులతో వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చేపడుతున్న చర్యలు, విద్యుత్ సరఫరా, తదితర అంశాలపై మండలాల వారీగా కులంకషంగా సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. మార్చి 25 నుండి 27 వరకు మూడు రోజుల పాటు నిర్వహించ నున్న రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తి దారుల సంఘం మేళలో సంబంధిత అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు .పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులు వివిధ శాఖల వారీగా 974 రాగా వాటిలో 65 మాత్రమే పరిష్కరించడం జరిగిందని మిగతా దరఖాస్తులను పరిష్కరించే విలున్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించి, పరిష్కరించుటకూ వీలు లేని దరఖాస్తులను ఎందుకు పరిష్కరించ బడదో దరఖాస్తు దారుడికి వివరించే ప్రయత్నం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్య దేవి, ఆర్డీఓ లు , జిల్లా అధికారులు, తహశీల్దార్లు, తదితరులుహాపాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలనకు సకాలంలో వైద్య చికిత్స

### జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

హనుమకొండ నీలగిరి వార్త.

ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవంను పురస్కరించుకొని కాకతీయ మెడికల్ కళాశాల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐదు గ్రామాలను క్షయ వ్యాధి రహిత గ్రామాలుగా ప్రకటించడం జరిగిందని ఆమె తెలిపారు, క్షయ వ్యాధి నిర్మూలనకు గాను డాక్టర్లు సిఫారసు చేసిన ప్రకారం క్రమం తప్పకుండా మందులు నియోగించడంతో పాటు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా వ్యాధిని పూర్తిగా నివారించవచ్చుని ఈ వ్యాధి ప్రాణాంతకమైన వ్యాధికాదని కలెక్టర్ తెలిపారు. (అవును మనం టీబి ని అంతం చేయగలం) భాగస్వాములు అందరూ సంకల్పంతో కృషి చేయడం, లోపాలను గుర్తించి సరిదిద్దడం ,మెరుగైన సేవలు అందించడం ద్వారా 2025 నాటికి టీ బి రహిత తెలంగాణ , భారతదేశం కోసం కృషి చేయడం జరుగుతున్నది. హనుమకొండ జిల్లాలోని 26 ప్రభుత్వాసుపత్రులను కలుపుకొని సేవలు అందించేందుకు గాను మూడు ట్రీట్మెంట్ యూనిట్స్ గా హనుమకొండ ,ముల్కనూరు, పరకాల లో పనిచేస్తున్నాయి వ్యాధి నిర్ధారణ మరియు ఫాలో అప్ సేవల కోసం జిల్లాలో 6 డిజిగ్నేటెడ్ మైక్రోస్కోపిక్ కేంద్రాలు పనిచేస్తున్నాయి. జిల్లా క్షయ నివారణ కేంద్రంలో సిబి నాట్ ,ట్రూనాట్ మిషన్స్, వ్యాధి నిర్ధారణ కోసం కాకతీయ వైద్య కళాశాలలో టీబీ కల్చర్ డిఎస్టి లేబరేటరీ పని చేస్తున్నది. ప్రతి టీబి వ్యాధిగ్రస్తునికి మంచి పోషకాహారం తీసుకు నేనెందుకు నెలకు రూపాయలు వెయ్యి రూపాయల నగదు,చికిత్స కాలంలో అతని ఖాతాలోకి జమ చేయబడుతున్నది అలాగే ఖరీద్కెనటువంటి మందులు పూర్తిగా ఉచితంగా అందించడం జరుగుతున్నది. 2022లో టీబి కేసుల నమోదు



గతంతో పోలిస్తే 40 శాతం తగ్గినందుకుగాను జిల్లాకు సిల్వర్ మెడల్ అందించడం జరిగింది . 2024లో టీబీలక్షణములు ఉన్న 22770 మందికి గాను 20956 (92%) పరీక్షలు నిర్వహించడం జరిగింది.. టీబీ వ్యాధి నిర్ధారించిన 1848 మందికి చికిత్స అందించడం జరిగింది (హనుమకొండ ట్రీట్మెంట్ యూనిట్ పరిధిలో 1088, పరకాల ట్రీట్మెంట్ యూనిట్ పరిధిలో 237,ముల్కనూరు పరిదిలో 208)అలాగే 774 మందికి నిక్షయ్ పోషణ ద్వారావారి చికిత్స కాలంలో నెలకు వెయ్యి రూపాయల చొప్పున వారి ఖాతాలో జమ చేయడం జరిగింది .2025 జనవరి నుండి ఇప్పటివరకు 363 కేసులు గుర్తించడం జరిగింది. డాక్టర్‌తో పాటు వారి సహాయకులు పూర్తిగా స్వచ్ఛందంగా సేవలు అందించాలని, క్షయ నిర్మూలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాగ స్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ ప్రపంచ క్షయ వ్యాధి దినం సందర్భంగా 24 మార్చ్ సోమవారం రోజు జిల్లా కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా ఉదయం 9 గంటలకు భద్రకాళి టెంపుల్ ఆర్చ్ నుండి కాకతీయ వైద్య కళాశాల వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం వ్యాధిగ్రస్తులకు స్వచ్ఛందంగా సేవలు అందిస్తామని ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, వైద్యదికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం మోపాలి



### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జిల్లాలో గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం మోపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశపు హాలులో సోమవారం మాదకద్రవ్యాల జిల్లా నిరోధక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల రవాణా, వినియోగంపై అధికారులు తనిఖీలు ముమ్మరం చేయాలనీ, గంజాయి, డ్రగ్స్ రవాణా ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, హై వే ల వద్ద తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడా గంజాయి, డ్రగ్స్ వినియోగం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, డ్రగ్స్ పంపిణీ చేసే పెడ్లర్స్ ను గుర్తించి వారిపై కఠిన కేసులు నమోదు చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా, వినియోగం కూడా శిక్షార్హమేనని, గంజాయి, డ్రగ్స్ వినియోగం కలిగే దుష్ప్రభావాలపై పాఠశాలలు, కళాశాలల్లో అవగాహనా కార్యక్రమాలునిర్వహించాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 350 ప్రహరీ క్లబ్ ల ద్వారా విద్యార్థుల్లో గంజాయి, డ్రగ్స్ వినియోగం కలిగే దుష్ప్రభావాలపై చైతన్యం కల్పించాలని సూచించారు. అన్ని పాఠశాలలు, కళాశాలల్లోని, ప్రముఖ రోడ్ల కూడళ్లు టోల్ ఫ్రీ నంబర్ 1908 ప్రదర్శించాలన్నారు. పోలీస్,విద్య, మెడికల్, అధికారులతో ప్రత్యేక బృందంగా ఏర్పాటుచేసి పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన శిక్షలు పై విస్తృత అవగాహనకు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

డిసిపి ఈస్ట్ జోన్ అంకిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, డ్రగ్స్, అక్రమ మద్యం, నాటు సారా అమ్మకాలు, రవాణాపై పెద్ద ఎత్తున నిఘా పెట్టామన్నారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా అటవీ ప్రాంతాల్లో గంజాయి సాగు జరగకుండా చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 23 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఎం హెచ్ ఓ. సాంబశివ రావు, జిల్లా సంక్షేమ అధికారి రాజామణి, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, డి ఎస్ పి సైదులు, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, ఏసీపీలు కిరణ్ కుమార్, రవీందర్, రవాణా, పోలీస్, డ్రగ్స్, అటవీ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కారించండి

### బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించి పరిష్కార నిమితం వివిధ విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా

1. ఇంజనీరింగ్....16
2. హెల్త్ %డ% సానిటేషన్.....15
3. ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)...20
4. టౌన్ ప్లానింగ్...45
5. మంచినీటి సరఫరా.......07

మొత్తం = 103

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర బయలజిస్ట్ మాధవ రెడ్డి సెక్రటరీ అలివేలు హెచ్ ఓ రమేష్ ఇన్చార్జి సి పి రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# గుండా వరలక్ష్మి చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళి ఘటించిన వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కార్యక్రమంలో భాగంగా గుండా రవి,రాజు సతీష్ . తల్లి గుండా వరలక్ష్మి సంవత్సరికం లో పాల్గొని చిత్రపటానికి. పూలమాలతో నివాళులర్పించిన. గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.